Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 361 పేజీలు 8 వెల : 5 బుధవారం 11 జూన్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# మహిళలపై సజ్జల వ్యాఖ్యలు దారుణం

## మూర్ఖుడిలా ప్రవర్తిస్తున్న సజ్జల తదితరులు

## ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



అన్నమయ్య: అమరావతి మహిళలపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళలను కించపరుస్తూ సజ్జల ఒక మూర్ఖుడిలా మాట్లాడారని మండిపడ్డారు. వైకాపా చేసిన తప్పునే మళ్లీ మళ్లీ చేస్తోందన్నారు. సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్‌మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా దుష్ప్రచారం చేశారు. వైఎస్ కుమార్తె, ఒక మహిళ అని కూడా చూడకుండా కించపరిచారు. జగన్ అందరినీ నా అక్కాచెల్లెళ్లు అంటారు.. కానీ, ఆయన సొంత చెల్లికే మర్యాద లేదు. ఇక రాష్ట్రంలోని మహిళలను ఏం గౌరవిస్తారని విమర్శించారు. ఏపీ మహిళలను ఉద్దేశించి వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సజ్జల వ్యాఖ్యలను ప్రతీ ఒక్కరూ ఖండిస్తున్నారు. తాజాగా వైసీపీ నేత చేసిన కామెంట్స్‌పై వైఎస్ షర్మిలా రెడ్డి స్పందిస్తూ.. మహిళల మీద సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా మన్నారు. మూర్ఖుడిలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళలను పిశాచులతో పోల్చుతారా.. మహిళలను రాక్షసులు అంటారా అంటూ ఫైర్ అయ్యారు. సంకర జాతి అని మహిళలను అవమానిస్తారా అని అన్నారు. చేసిన తప్పుకి క్షమాపణ చెప్పడానికి ఎందుకు నామోషీ అని ప్రశ్నించారు. వైసీపీ చేసిన తప్పును మళ్ళీ మళ్ళీ చేస్తోందన్నారు. ఇదే సజ్జల కొడుకు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తనను కూడా వదిలి పెట్టలేదన్నారు. సైతాన్ సైన్యంతో తన మీద తప్పుడు ప్రచారం చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ బిడ్డ అని, ఒక మహిళా అని చూడకుండా కించపరిచారని అన్నారు. జగన్ నా అక్క చెల్లెళ్ళు అంటారని.. కానీ జగన్ సొంత చెల్లికే మర్యాద లేదని.. ఇక రాష్ట్రంలో వీళ్ళు మహిళలకు ఏం గౌరవం ఇస్తారు అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రమన్నారు. సముద్రంలో మంచితో పాటు చెత్త కూడా ఉంటుందని తెలిపారు. అప్పుడప్పుడు చెత్త పైకి వస్తుందన్నారు. పార్టీ అభివృద్ధి చెందుతుంటే లాగే వాళ్ళు కూడా ఉన్నారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పార్టీకి క్రమశిక్షణ కమిటీ ఉందని.. అటు-వంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీపై దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని వైఎస్ షర్మిలా రెడ్డి హెచ్చరించారు.



# ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడాలి

**అనంత జిల్లాలో ఘటనలపై సీఎం చంద్రబాబు సీరియస్**

**పోలీస్ అధికారులతో సమీక్ష..కఠిన చర్యలకు ఆదేశం**

**అమరావతి:** ఆడబిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితిని రాష్ట్రంలో తీసుకురావాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై సామూహిక లైంగిక దాడి ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం అమరావతిలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటు- చేసుకున్న ఘటనలపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఒక యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసును వేగంగా విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పక్కా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో నిందితులకు శిక్ష పడేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానన్నారు. గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలని స్పష్టం చేశారు. ఇక ఈ రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా డీజీపీ, ఉన్నతాధికారులు వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి చదువుతోన్న దళిత బాలికపై గత రెండేళ్లుగా అత్యాచారం జరుగుతోంది. ఈ ఘటనలో యువకుల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో ఆరుగురు నిందితులను మంగళవారం అచ్చంపల్లి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వారిని సైతం అరెస్ట్ చేస్తామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. బాధితురాలని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. అలాగే బాధితురాలికి పూర్తి భద్రత కల్పించామని స్పష్టం చేశారు.

# బస్ పాస్ ధరల పెంపుపై నిరసన



**బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం**

**రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్**

**బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్‌వి మెరుపు ధర్నా**

2లో..

## అధికారిక కార్యక్రమంగా కూటమి ఏడాది పాలన

**సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో వేడుకలు**

**12న వేడుకలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**




2లో..



2లో..

## 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

**అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం**

**ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ**

**11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల**

**కార్యక్రమంలో మాట్లాడిని కేంద్రమంత్రికిషన్ రెడ్డి**



2లో..

## ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

**శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి**

**హైదరాబాద్‌కు పేరు తెచ్చేలి బోనాల నిర్వహణ**

**అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖల సమీక్ష**

## మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్

**జూబలీ హిల్స్ ఉప ఎన్నికపై అప్పుడే రాజకీయాలు**

**సొంత కులం వారికే టిక్కెట్ వచ్చేలా యత్నాలు**



2లో..

# ఢిల్లీలోనే మకాం వేసిన సీఎం రేవంత్





**మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు**

**కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ**

**కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సీఎం మంతనాలు**

**పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్**

**మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు.**

హైదరాబాద్: తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి

మిగతా 2లో

# ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్



నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుధీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు- తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు- సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు- జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు-.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు- కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు- సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు- కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్ధ పాలన



విజయవాడ: మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళు తున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, నీతి నిజాయితీతో ఒక సమర్థవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా 'వన్ నేషన్ వన్ ట్యాక్స్' లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు- పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా.. 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా.. ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఆఐఒః÷ూ ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. బేటీ- బచావో - బేటీ- పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్‌ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోడీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ.. 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోడీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు మంచి విజయాన్ని అందించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశానికి సుపరిపాలన, ధృడమైన నాయకత్వంతో మంచి పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ కేవలం అభివృద్ధి చెందిన భారత దేశమే కాదు ప్రతి సామాజికవర్గం ఎదుగుదల సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో దేశాన్ని పాలించగల సత్తా ఉందని ప్రజలు భావించి బీజేపీకి భారీ విజయాన్ని అందించారని చెప్పారు. సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్‌తో అన్ని లక్ష్యాలని ఛేదించాలనే ఉద్దేశంతో మోదీ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. దేశంలో అవినీతి రహిత పాలన ఉండాలని ప్రజలు భావించి బీజేపీని గెలిపిస్తున్నారని చెప్పుకొచ్చారు పురందేశ్వరి. ఆంధ్రరాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం రాక్షస పాలనతో ప్రజలని ఇబ్బందులకి గురి చేశారని పురందేశ్వరి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చాక అభివృద్ధి దిశలో పాలన కొనసాగుతోందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అందించటం అలాగే రాజధాని నిర్మాణం కోసం నిధులు కేటాయించారని పురందేశ్వరి పేర్కొన్నారు.



# ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

హైదరాబాద్: నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్లఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు- చెప్పారు.

జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు.

గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు- విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోన్మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా

కార్యక్రమం జరగాలని కోరుకుంటు-న్నట్లు- మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు జరగనున్నాయి. బోనాల పండుగను రాష్ట్ర గౌరవానికి మారు పేరుగా మార్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు- కేటాయించింది. పండుగకు ముందు దేవాలయాల అభివృద్ధికి ఇవ్వబోయే చెక్కులను రెవెన్యూ మరియు ఎండోమెంట్స్ శాఖలు సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి గుర్తింపు తీసుకొచ్చే బోనాల ఉత్సవాలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. బోనాల పండుగను ఏ అడ్డంకులు లేకుండా నిర్వహించేం దుకు జీహెచ్ఎంసీ, శానిటేషన్, రెవెన్యూ, లైటింగ్, వాటర్ ఫెసిలిటీ-, కంట్రోల్ రూమ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. పోలీసు శాఖ లా అండ్ ఆర్డర్ పరంగా అప్రమత్తంగా ఉండాలి. అన్ని శాఖలతో సమన్వయం పెంచి పండుగ వేళ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అధికారులు తమ బాధ్యతను కేవలం ఉద్యోగంగా కాకుండా, భక్తి భావంతో సేవగా భావించి ప్రతి చర్యను శ్రద్ధగా చేయాలని మంత్రి సూచించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో బోనాల పండుగ విజయవంతంగా జరిగితే, ఇది హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకొస్తుంది అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ బాధ్యతగా తమ పనిని నిర్వహించి, నృత్యాలు, ఊరేగింపులు, సంప్రదాయ వేడుకలతో బోనాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.

# బస్ పాస్ ధరల పెంపుపై నిరసన


హైదరాబాద్:: తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు- మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు- బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు.

# అక్షర సంకల్పానికి తూట్లు !

ప్రతి ఆవాసంలోనూ స్కూలు పెట్టి పిల్లలకు విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఏకోపాధ్యా పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను ఓ క్రమపద్ధతిలో ప్రైవేట్ పాఠశాలలు మింగేశాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రైవేట్ స్కూళ్లు దిక్కయ్యాయి. వారు మెల్లగా గ్రామాలకు బస్సులను పెట్టి, మండల కేంద్రాల్లో స్కూళ్లు పెట్టి, అందమైన బొమ్మలు చూపి ముగ్గులోకి దించుతూ వచ్చారు. ఇలాగత దశాబ్దకాలంగా ప్రైవేట్ స్కూళ్ల విజృంభణతో ప్రభుత్వ పాఠశాల లు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి ఎపిలో ఇలా అనేక స్కూళ్లు మూతపడ్డాయి. రాష్ట్ర విభజన తరవాత కూడా పాలకులు ఇదే ధోరణి అవలంబించడంతో అనేక పాఠశాలలు మూతపడ్డాయి. డిఎస్సీల గొడవ, జీతాల గొడవ లాంటివి లేకుండా చేసే కుట్రలో భాగంగా అనేక స్కూళ్లను మూసేశారు. ఘనత వహించిన తెలంగాణలో కెసిఆర్ సర్కార్ ఈ విషయంలో వడివడిగా అడుగులు వేసింది. అందుకే విద్యారంగంలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం చూపలేదు. పేదలకు విద్య అందించాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. ఇంగ్లీష్ మీడియం ఆశ చూపి స్కూళ్ల విలీనంతో చిన్నపిల్లలు తమ సమీప స్కూళ్లకు వెళ్లే అవకాశం కోల్పోయేలా చేసిన ఘనతను నాటి సిఎం జగన్ సాధించారు. ఒకప్పుడు విద్యను గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాలన్న సంకల్పంతో ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రారంభించారు. చిన్న గ్రామానికి కూడా స్కూలు ఉండాలన్న సంకల్పం వచ్చింది. అక్కడ ఒక్కరే టీచర్‌ను నియమించి నడిపించారు. దీంతో అనేక గ్రామాల్లో ఏకోపాధ్యాయ స్కూళ్లు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్న ఊర్లోని స్కూలుకు పంపడం వల్ల అక్షరజ్ఞానం వచ్చింది. ఇది అక్షరాస్యతకు తోడ్పడింది. అక్షరాస్యతను పెంచే క్రమంలో ఇదో విప్లవాత్మక చర్యగా చూడాలి. ఈ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా విద్యావ్యవస్థను అమలు చేయాల్సింది పోయి వాటిని మూతేశారు. ప్రభుత్వాలు జీతాల భారం తగ్గించుకునే క్రమంలో స్కూళ్ల విలీనం చర్యలకు పూనుకున్నాయి. దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ విద్య దూరం అయ్యింది. ఇది కూడా కార్పోరేట్ కుట్రలో భాగమే అని చెప్పాలి. వారు వెనకవుండి ఆడించిన కారణంగానే ప్రభుత్వాలు ఈ చర్యలకు దిగాయి. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా ప్రాథమిక పాఠశాలలను.. ప్రాథమి కోన్నత, ఉన్నత విద్యాపాఠశాలల్లో విలీనం చేసారు. గతంలో పాలించిన జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. మా పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నిజానికి ప్రతి గ్రామానికి పాఠశాల ఉండాలన్న సంకల్పం దెబ్బతినకుండా చూడాల్సిన ప్రభుత్వం విలీనం పేరుతో ఇలా చేయడంతో సామాన్యులకు విద్యను దూరం చేశారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే తంతు కొనసాగింది. ఇలా వందలాది పాఠశాలలను మూసివేశారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిన కార్యక్రమంగా గుర్తించాలి. దీంతో ప్రైవేట్ విద్యా సంస్థలు తమ విస్తరణకు అవకాశంగా తీసుకున్నాయి. గ్రామాలకు బస్సులను నడుపుతూ, మండల కేంద్రాల్లో స్కూళ్లను పెడుతూ, వాటిని పెంచుకుంటూ వచ్చారు. దీంతో విధిలేక తల్లిదండ్రులు ఇంటిముందుకు వచ్చే బస్సులో తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. దీంతో వారిపై ఆర్థికభారం పడుతోంది. అనివార్యంగా ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు తమ పిల్లను ప్రైవేట్ స్కూల్లకు బలిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టాలన్న సంకల్పం మంచిదే అయినా గ్రామాలకు పాఠశాలలను దూరం చేయడం మాత్రం సరికాదు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడం ద్వారా తమ పిల్లలు

బడులకు దూరమవుతారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు ప్రభుత్వం వెంటనే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేస్తామంటే ఎలాగని గతంలోనే ఎపి హైకోర్టు నిలదీసింది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఎలా చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పాటిస్తున్నట్లు కనిపించడం లేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. సర్కారు చర్యలు విద్యా వ్యవస్థను బలపరిచేలా ఉండాలే కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదని పాలకులగుర్తించడం లేదు.

## అధికారిక కార్యక్రమంగా కూటమి ఏడాది పాలన




అమరావతి: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 12న గురువారం సాయంత్రం ఈ వేడుకలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, అఖిలభారత సర్వీసు అధికారులతో కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు- చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి.. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. దీనిపై కీలక ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ సర్కార్.. రాష్ట్ర స్థాయి వేడుకగా కూటమి ఏడాది పాలన నిర్వహించాలని నిర్ణయించారు.. జూన్ 12వ తేదీన సాయంత్రం ఈ వేడుకలు నిర్వహించనున్నారు.. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వహించాలని స్పష్టం చేసింది.. దీనికి సంబంధించిన తగిన ఏర్పాట్లు- చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది కూటమి సర్కార్.. 'సుపరిపాలన.. స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహించనున్నారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు.. ఐఏఎస్ అధికారులు, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారని ఉత్తర్వుల్లో పేర్కొంది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి జూన్ 12 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీనిని ప్రభుత్వం ఒక వేడుకలా ఈ కార్యక్రమం నిర్వహించనుంది.. ఈ కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారు.. ఎంపీలు.. కేంద్ర మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేకంగా ఈ సమావేశంలో వివరించనున్నారు.

# ఎమ్మార్పీఎస్ తోనే మాదిగలకు ఆత్మగౌరవం

**గ్రామ కమిటీల ఏర్పాటుతో... ఎమ్మార్పీఎస్ ను పునర్నిర్మాణం చేయాలి**

**జూలై 7 న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ పండుగలా జరపాలి.**

**MSP రాష్ట్ర నాయకులు సుమాల ఆంధ్రయ్య మాదిగ,MRPS జిల్లా ఉపాధ్యక్షులు గంజాహళ్లి మహదేవ్ మాదిగలు వెల్లడి.**

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



గోనెగండ్ల. జూన్ 10 మంగళవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆవిర్భావంతోనే... మాదిగలకు ఆత్మగౌరవం దక్కిందని మహాజన సోషలిస్టు పార్టీ(MSP ) రాష్ట్ర సీనియర్ నాయకులు, కోడుమూరు సు మాల ఆంధ్రయ్య మాదిగ పేర్కొన్నారు. మహాజన సోషలిస్టు పార్టీ అధినేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు మంగళ వారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు ఎమ్మార్పీఎస్ పునర్నిర్మాణం, జూలై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు పండుగలా జరపాలనే అంశంపై ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి పసే ద్దుల మహదేవ్ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో వారు మాట్లాడుతూ... పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 ఏళ్ళు మాదిగల సుదీర్ఘ పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పుతో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలుకు కర్ణాటక, తమిళనాడు, హర్యానా, పంజాబ్ రాష్ట్రాలు ముందుకు వచ్చాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్సీ 59 ఉప కులాల హక్కుల కోసం, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడానికి ఎమ్మార్పీఎస్ ను గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు గ్రామ కమిటీల ద్వారా పునర్నిర్మాణం చేయాల్సిన అవసరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పైన ఉందని సూచించారు. జూలై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ప్రతి పల్లెలో జెండావిష్కరణలు చేస్తూ పండుగ వాతావరణం లో జరపాలని ఎమ్మార్పీఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో... ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎమ్మిగనూరు నియోజకవర్గ కో -ఇన్చార్జి ఎంపీ లక్ష్మన్న, ఎరుకల అడివ న్న, గంజహళ్లి సంసోను మాదిగ, ఐరన్ బండ,( A సెంటర్) మధుసూదన్ రావు మాదిగ, చంద్ర మాదిగ, పెద్ద నేలటూరు మేకలన్న మాదిగ, ఎరుకల కౌలుట్ల, గోనెగండ్ల రాజేష్ మాదిగ, రంగస్వామి మాదిగ, గుల్ల మరుసు రాజు మాదిగ, వేముగోడు భాస్కర్ మాదిగ పాల్గొన్నారు.

## పార్టీ అధిష్టానం మేరకే బీసీలకు మార్కెట్ యార్డ్ చైర్మన్ నిర్ణయించారు..!

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకే నియోజకవర్గంలో దాదాపు 40 వేలకు పైగా ఉన్న కురువ బీసీ సామాజిక వర్గాన్ని గుర్తించి కురువ మల్లయ్యను వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నిర్వహించారని టీడీపీ నందవరం మండల నాయకులు ఖాసీం వలి, ఈరన్న గౌడ్, నాగరాజు గౌడ్, రైస్ మిల్లు నారాయణరెడ్డి, చిన్న రాముడు, ధర్మపురం గోపాల్ లు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ మాధవరావు దేశాయ్ నా ద్వారా మెజారిటీ వచ్చిందని చెప్పడం శోచనియంగా ఉందన్నారు. మండలంలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ కష్టపడితేనే మొన్న జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి మెజారిటీ వచ్చిందన్నారు. మీకేమైనా అన్యాయం జరిగి ఉంటే ఎమ్మెల్యే గారితో మాట్లాడి చర్చించాలని ఇలాంటి ప్రకటనలు మానుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీలోని సీనియర్లు ఉన్నారని వారు పదవి ఉన్నా లేకున్నా పార్టీ కోసం కష్టపడుతున్నారని, రానున్న రోజుల్లో అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ దుష్ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. అసంతృప్తిలో పడి రాజీనామా చేసిన మాధవరావు దేశాయ్ మీ రాజీనామాను నిర్ణయించుకొని వెనక్కి తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు ఉంటుందని దుర్వినియోగం చేసుకోవద్దన్నారు. నందవరం మండలంలో ఏ నాయకుడు బాధలు లేదని అందరు సంతోషంగా ఉన్నారన్నారు. మండల నాయకులందరూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి అడుగుజాడల్లో నడుస్తున్నామని స్పష్టం చేశారు. మాధవరావు దేశాయి కూడా పార్టీలో చాలా కాలం నుండి ఉన్నారని అటువంటిది పార్టీపై తప్పుడు ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రతి సామాజిక వర్గానికి న్యాయం చేసుకుంటూ, పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. అటువంటివారిని అండగా నిలవాల్సిన మేమందరం ఇలాంటి రాజీనామా ప్రకటనల ద్వారా తప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. ఏమన్నా మీ సమస్య ఉంటే మండల సీనియర్ నాయకుల ద్వారా ఎమ్మెల్యే తో చర్చించి సమస్యకు పరిష్కారం చూసుకోవాలన్నారు. మేమంతా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి వెంటే ఉన్నాం.. ఏమన్నా సమస్య ఉంటే ఆయనతో చర్చించి పరిష్కరించుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నందవరం మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం

పి.రామచంద్రయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది



. ఎమ్మిగనూరు జూన్ 10 మంగళవారం కేంద్ర,రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయడంలో గోరంగా వైఫల్యం చెందాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య తెలిపారు. అనంతరంభారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఎమ్మిగనూరు మంత్రాలయం నియోజక వర్గాల జనరల్ బాడీ సమావేశం కేర్ బజార్ నందు మంజునాథ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య గారు కర్నూలు జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య గారు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ము నెప్ప హాజరై ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి రామచంద్రయ్య గారు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కోసం, పెట్టి చాకిరికి వ్యతిరేకంగా,దున్నేవాడికే భూమిని పంచాలని భూసంస్కరణలు అమలు చేయాలని,దోపిడీ లేని సమ సమాజ నిర్మాణం కోసం 100 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) జాతీయ మహాసభలు సెప్టెంబర్ మాసంలో పంజాబ్ రాష్ట్ర రాజధాని అయినటువంటి చండీగర్ లోను,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలు ఒంగోలులోను,జూలై 28 29 తేదీల్లో జరుగు కర్నూలు జిల్లా మహాసభలను అలాగే క్షేత్రస్థాయిలో అన్ని శాఖ మాసములను మండల మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కుటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందని వారు విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలనలో దేశంలో పేదరికం,దారిద్రం,నిరుద్యోగ సమస్య పెరిగిపోయాయని వాటిని పట్టించుకోకుండా మతం పేరుతో,ప్రాంతాల పేరుతో మైనార్టీలపై దాడులు చేస్తూ మెజారిటీ హిందువులను రెచ్చగొడుతూ దేశంలో మతసామరస్యానికి,లౌకిక తత్వానికి తూట్లు పొడుస్తున్నారని వారు విమర్శించారు. దేశంలో ఆదానీ, అంబానీలు లాంటి కార్పొరేట్ శక్తుల సంపద పెరుగుతుంటే దానినే దేశ సంపద చెప్పుకోవడం సిగ్గుచేటు అని 140 కోట్ల జనాభాలో 30 శాతం మంది అర్థ,ఆకలి తో అలమటిస్తున్నారని నీవేదికలో వెల్లడిస్తున్నాయని వారు ఈ సందర్భంగా తెలిపారు. వ్యవసాయని లాభసాటిగా చేయడానికి స్వామినాథన్ సిఫారసులను అమలు చేస్తే దేశంలో ఆర్థిక సంక్షోభం వస్తుందని చెప్పినట్టు బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు 62 వేల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలలో ఎలా రద్దు చేశారని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలలో మహిళలకు ఉచిత బస్సు ఉచిత గ్యాస్ తల్లికి వందనం లాంటి సూపర్ సిక్స్ బతకాలని అమలు చేయడంలో విఫలం చెందారని వారు విమర్శించారు." ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి ఎక్కినట్టు" 80 వేల కోట్లతో గోదావరి వెనకచర్ల నిర్మాణాన్ని చేపడతామని చెప్పడం ఎంతవరకు సమంజసం ఇప్పటికే ప్రతిపాదనలో ఉన్నటువంటి హంద్రీనీవా, గాలేరు నగరి, వేదవతి, గుండ్రెవల, గురు రాఘవేంద్ర, ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి అని, కేవలం కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్నారని వారు విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి,భాస్కర్ యాదవ్, పంపన్న గౌడ్ తిమ్మాపురం సిపిఐ సర్పంచ్ మహేశ్వరి, మహిళా సమైక్య నాయకురాలు వీరమ్మ,పెద్ద కడూరు మండల కార్యదర్శి వీరేష్,కోసిగి మండల కార్యదర్శి గోపాల్ మంత్రాలయం మండల కార్యదర్శి నాయక్,ఎమ్మిగనూరు మండల సహాయ కార్యదర్శి రాజు నందవరం మండల కార్యదర్శి గిడ్డయ్య, గోనెగండ్ల మండల కార్యదర్శి నాగప్ప, మద్దిలేటి నాయుడు, సోమేశ్వర్ రెడ్డి , రెండు నియోజకవర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## కల్పవృక్ష వాహనంపై శ్రీ రాజమన్నార్ అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూన్10.



అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ రాజమన్నార్ అలంకారంలో స్వామివారు కల్పవృక్ష వాహనంపై భక్తులను అనుగ్రహించారు. ఉదయం 8 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 9.30 - 11 గం.ల మధ్య స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 04 - 4.30 గం.ల మధ్య కళ్యాణ మండపానికి శ్రీవారు వేంచేపు చేశారు. సాయంత్రం 4.30 - 6.30 గం.ల మధ్య శ్రీవారి ఆర్జిత కళ్యాణోత్సవం జరుగుతుంది. మంగళవారం రాత్రి 07.00 గం.లకు సర్వభూపాల వాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు. వాహన సేవలో డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

# మానవ సేవయే మాధవ సేవగా హెల్పింగ్ హార్ట్స్



తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూన్10



మానవ సేవయే మాధవ సేవగా హెల్పింగ్ హార్ట్స్ తమ కార్య కలాపాలను నిర్వహిస్తున్నదని హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లుపల్లి సురేందర్ రెడ్డి, ట్రెజరర్ అడ్రాయిట్ ప్రణీత్ రెడ్డిలు తెలిపారు. తిరుపతి, రేణిగుంట వద్దనున్న తూకివాకం సమీపంలోని ఆశ్రయ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ నిర్వహాకులు శోభారాణి, రమేష్ లకు మంగళవారం హెల్పింగ్ హార్ట్స్ సభ్యులు నిత్యవసర సరుకులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లుపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తమ హెల్పింగ్ హార్ట్స్ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఇకపై ప్రతినెల 10వ తేదీ అనాధ ఆశ్రయాలు, వృద్ధాశ్రమాలు, ప్రత్యేక పునరావాస కేంద్రాలు, ఆసుపత్రులు వంటి చోట్ల తమ హెల్పింగ్ హార్ట్స్ అక్కడి వారికి అవసరమైన వాటిని అందజేస్తామని తెలిపారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమాజంలో నిరాదరణకి గురైన మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాధలకు మీకు చేతనైనంతలో మీకు దగ్గర్లో ఉన్న ప్రాంతాల్లోని వారికి సహాయం చేయగలనని కల్లుపల్లి సురేందర్ రెడ్డి, అడ్రాయిట్ ప్రణీత్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంజనా మొబైల్స్ లోకేష్ రెడ్డి, విన్ టివి తిరుపాల్, వార్త జయశంకర్, ఇప్పుడు మునిచంద్రా రెడ్డి, రామూర్తి, కల్లుపల్లి శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భం



12/06/2025 గురువారం రోజుకి కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా... గురువారం ఉదయం 9:30 నిముషాలకు ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్ నుంచి గుడేకల్ సచివాలయం వరకు పాదయాత్ర చేసి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం వల్ల ప్రజల అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు తెలియపరిచే భారీగా పాదయాత్ర చేసే కార్యక్రమం కలదు. ఈ కార్యక్రమానికి మీరు మీ గ్రామ/వార్డు కమిటీలు,బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, కుటుంబ సారధులు తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాను.మీ డాక్టర్ బి వి జయ నాగేశ్వరరెడ్డి ఎమ్మిగనూరు శాసనసభ్యులు& PAC% కమిటీ సభ్యులు, కర్నూల్ జిల్లా.

## బాల్య వివాహాలను అరికడదాం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది



. ఎమ్మిగనూరు జూన్ 10 మంగళవారం మండల పరిధిలోని ఏనుగు బాల గ్రామంలో కిశోర వికాసం వేసేవి సెలవుల కార్యక్రమంలో కిషోర్ బాలికల తల్లిదండ్రుల సమావేశ నికి ముఖ్య అతిథులుగా మహిళా పోలీస్ శ్రేష్ట ఏఎన్ఎం నాగజ్యోతి మాట్లాడుతూ గ్రామంలో కిశోర బాలికలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు అమ్మాయికి 19 సంవత్సరాలు అయిన తర్వాతనే పెళ్లిళ్లు చేయాలని తల్లిదండ్రులు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ జి అంజినమ్మ జయమ్మ పెద్దక్క ఆశ వర్కర్స్ మారెమ్మ అరుణ జ్యోతి సరస్వతి ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికుల సమ్మె కు మున్సిపల్ వైస్ చైర్మన్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు సంఘీభావం..!




కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి

ఎమ్మిగనూరు:- జూన్ 10 మంగళవారం సమస్యల సాధన కోసం గత కొద్ది రోజులుగా నిరవధిక సమ్మె కు దిగిన మున్సిపల్(ఇంజనీరింగ్, టెక్నికల్ నాన్ టెక్నికల్) కార్మికులకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారి ఆదేశాల మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ సంఘీభావం తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు సమ్మె చేపడుతున్న కార్మికుల శిబిరాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు సందర్శించి సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లు న్యాయమైనవని, ప్రభుత్వం సత్వరమే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అత్యవసర విభాగమైన నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణలో రేయింబవళ్ళు అవిరామముగా పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం కింద రూ.29200ల జీతాన్ని చెల్లించాలన్నారు. అలాగేప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కార్మికులను భాగస్వామం చెయ్యాలని, 15 సంవత్సరాల పై బడి విధులు నిర్వహిస్తున్న కార్మికులను క్రమంబద్దీకరించాలని,
విధి నిర్వహణలో చనిపోయిన కార్మికుని కుటుంబానికి రూ.10 లక్షలు చెల్లించడంతో పాటు ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇతర న్యాయమైన డిమాండ్ల పై సైతం ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. కార్మికుల సమస్యలను కౌన్సిల్ సమావేశంలో చర్చకు తీసుకువచ్చి వారి డిమాండ్లను పరిష్కరించాలని కౌన్సిల్ లో తీర్మాణం చేసి సంబంధిత కాపీని ప్రభుత్వానికి పంపుతామని మున్సిపల్ వైస్ చైర్మన్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు హామీ ఇచ్చారు. కార్యక్రమం లో టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ యుకె. రాజశేఖర్ పాల్గొన్నారు.

# టిటిడి ఉద్యోగుల సమస్యలను నిర్దేశించిన సమయంలో పరిష్కరించాలి

**- టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు**

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జూన్10**



శ్రీవారి భక్తులకు సేవలు అందిస్తున్న టిటిడి ఉద్యోగుల సమస్యలను నిర్దేశించచన సమయంలో పరిష్కరించాలని అధికారులను టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టిటిడిలోని వివిధ శాఖల ఉన్నతాధికారులతో టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఈవో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, టిటిడి పరిధిలోని ఉద్యోగుల సమస్యలను నిర్దేశించిన సమయంలోను, ప్రభుత్వ పరిధిలోని అంశాలపై వారితో చర్చించి అనుమతులు తీసుకుని పరిష్కరించాలని సూచించారు. ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కోసం ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ఫండ్ కేటాయింపులోను, ఇతర అలవెన్స్ ల చెల్లింపులోను అలసత్వం లేకుండా పరిష్కరించాలని కోరారు. నిబంధనల ప్రకారం పదోన్నతులు, బదిలీలు, కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. జీఎన్సీ, ఎస్వీ పూర్ హెూమ్, కే.టీ, వినాయకనగర్, రామనగర్ ప్రాంతాలలోని టిటిడి క్వార్టర్స్ లలో డ్రైనేజీ సమస్యలు, భవనాల లీకేజీలు, విద్యుత్ తదితర సమస్యలను తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే కేటాయించిన ఇళ్ల స్థలాలపై వివిధశాఖల అనుమతులు విషయంలో సీనియర్ అధికారులతో కమిటీ వేసుకుని పరిష్కరించాలని సూచించారు. సదరు ప్రాంతాలలో రోడ్లు, కాలువలు, ఇతర ఇంజనీరింగ్, మౌళిక సదుపాయాలపై టిటిడి ఉన్నతాధికారులు చర్చించాలన్నారు. దిగువ స్థాయిలో ఉద్యోగుల సమస్యలపై నిరంతరం సీనియర్ అధికారులు చర్చించి పరిష్కరించాలని, ప్రభుత్వ స్థాయిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని టిటిడి అధికారులను ఈవో కోరారు.ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, సిఈ శ్రీ టివి సత్యనారాయణ, డిఎల్వో శ్రీ వరప్రసాద్ రావు, పలు శాఖల డిప్యూటీ ఈవోలు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేడు పలుకుదొడ్డి రోడ్డుకు భూమిపూజ

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూన్ 10**



సి.బెళగల్ మండలకేంద్రంలోని సి. బెళగల్ గ్రామం నుండి పలుకుదొడ్డి మీదుగా సంగాల వరకు మూడు కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేయునట్లు సి.బెళగల్ మండల కన్వీనర్ చంద్రశేఖర్ తెలిపారు. భూమి పూజ కార్యక్రమానికి కేడిసీసీ బ్యాంక్ చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి మరియు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా తెలిపారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం: డాక్టర్ రఘు

**సిబెళగల్ ఉత్తేజిత న్యూస్ జూన్ 10**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమన్ని జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్.రఘు సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బాధ్యతమైన వైవాహిక జీవితానికి తొలిమెట్టు సరైన వయస్సులో వివాహం అమ్మాయికి 18 సంవత్సరములు,అబ్బాయికి 21 సంవత్సరములు నిండనిదే వివాహము చేయరాదని తెలిపారు. తెలిసి తెలియని ఆడి పాడే,చదువుకొనే వయస్సులో పెళ్లిళ్లు చేస్తే తల్లి శారీరక,మానసిక అనారోగ్యంతో బాధపడే అవకాశాలు ఉంటాయనిబాల్య వివాహాలవలన అనేక అనర్థాలు కలుగుతాయని, ,చిన్న. వయస్సులో వివాహము చేస్తే గర్భస్రావము , పుట్టబోయే బిడ్డలు చనిపోయి పుట్టడము,తక్కువ బరువుతో జన్మించడం పుట్టాక మరణించడము, రక్తహీనత, గుర్రపువాతము ,నెలలు నిండకనే కాన్పులు,తక్కువ బరువు గల బిడ్డ పుట్టడము ,కష్టమైన కాన్పు లాంటి సమస్యలు గురించి తెలిపారు. చిన్న వయస్సులో ప్రసవం ప్రమాదకరమని ,చిన్న వయస్సులో పిల్లలు కలిగితే వారిని పెంచే మానసిక వికాసం,స్థోమత తల్లితండ్రులకు ఉండకపోవచ్చునని తెలిపారు.బాల్య వివాహము చట్టరీత్యా నేరమని 18 సంవత్సరములలోపు బాలికలకు 21 సంవత్సరములలోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లికుమారునికి వారి తల్లితండ్రులకు పెళ్ళిలో పాల్గొన్న వారిపై,పురోహితులపై, ప్రత్యక్షంగా,పరోక్షంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ 1098 ద్వారా వెంటనే ఉన్నత స్తాయి అధికారులకు తెలియజేయాలని సూచించారు.బాల్య వివాహం చట్టరీత్యా నేరం,చట్టం ప్రకారం శిక్షర్వుహులు.బాల్య వివాహాలు ప్రోత్సహించిన రెండేళ్ళు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా అనే నినాదంతో తల్లితండ్రులకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమములో వైద్యాధికారిఅనీస్ నాయక్ ,క్షేత్ర స్థాయి పర్యవేక్షకులు రాజు మియ్యు గసామజిక ఆరోగ్య అధికారి సురేఖ,ఆరోగ్య కార్యకర్త మరియమ్మ,ఆషా కార్యకర్తలు మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో పార్టీ విజయం కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని వెతుక్కుంటూ పదవులు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొనడం జరిగిందని



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జూన్ 10 మంగళవారం అందరి ఆమోదంతోనే నామినేటెడ్ పదవులు కానీ పార్టీ పదవులు కానీ ఇవ్వడం జరుగుతుందని నందవరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముక్తకంఠంతో వ్యక్తం చేశారు... మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు విలేకరులతో మాట్లాడుతూ నందవరం మండలం సీనియర్ తెలుగుదేశం నాయకులు మాధవరావు దేశాయ్ పార్టీ ప్రతిష్టను భంగం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని సమస్యలు ఏమైనా ఉంటే ఎమ్మెల్యేతో నేరుగా కూర్చుని చర్చించి పరిష్కరించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ..

# ఓలాకు ఊహించని షాక్..



నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ సంస్థకి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వార్నింగ్ లెటర్ పంపించింది. ఈ క్రమంలో ఓలా కంపెనీ షేర్లు భారీగా పడిపోతున్నాయి. ఉదయం మార్కెట్లు ఆరంభమైన కొద్ది సమయానికి 5 శాతానికిపైగా నష్టపోయింది.

ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్‌కు ఊహించని షాక్ తగిలింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వార్నింగ్ లెటర్ పంపించింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు హెచ్చరిక లేఖ వచ్చిన ట్లు వార్తలు బయటకు రావడంతో ఓలా కంపెనీ షేర్లు భారీగా పడిపోతున్నాయి. ఒక దశలో 5 శాతం మేర క్షీణించాయి. మధ్యాహ్నానికి కాస్త కోలుకుని రూ. 77 వద్ద ట్రేడింగ్ అవుతున్నాయి. వార్నింగ్ లెటర్ వివరాలు తెలుసుకుందాం.

సాధారణంగా ఏ కంపెనీ అయిన అన్ని ప్రణాళికల వివరాలను ముందుగానే ఎక్స్ఛేంజీలకు తెలియజేయాల్సి ఉంటుంది. కానీ ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ సీఈఓ భవీశ్ అగర్వాల్ తన రిటైల్ స్టోర్ల సామర్థ్యాన్ని 4 రెట్లు పెంచుతున్నట్లు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముందుగానే వెల్లడించారు. తమ కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రస్తుతం 800 ఉన్న స్టోర్ల సంఖ్యను 4000కు పెంచుతున్నట్లు తెలిపారు. ఒకేసారి 3200 స్టోర్లను తెరుస్తున్నట్లు 2024, డిసెంబర్ 2, ఉదయం 9.58 గంటల ప్రాంతంలో ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ తర్వాత స్టాక్ ఎక్స్ఛేంజీలకు మధ్యాహ్నం 1.36 గంటల నుంచి 1.41 గంటల సమయంలో అందించినట్లు సెబీ తెలిపింది.

మార్కెట్ రెగ్యులేటర్ నియమాల ప్రకారం స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన సంస్థలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు, ప్రణాళికలు ఇతర సమాచారాన్ని ఏ సందర్భాల్లోనైనా బహిర్గతం చేసే ముందే స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలపాల్సి ఉంటుంది. కానీ ఓలా మాత్రం స్టోర్ల ఓపెనింగ్ సమాచారాన్ని మొదట బహిర్గతం చేసి ఆ తర్వాత ఎక్స్ఛేంజీలకు తెలిపిందని సెబీ వార్నింగ్ లెటర్‌లో పేర్కొంది. రెగ్యులేటర్ నిబంధనలు పాటించడంలో ఓలా విఫలమైందని పేర్కొంది. నిబంధనలు ఉల్లంఘనల్ని తీవ్రంగా పరిగణనించి హెచ్చరిక లేఖ జారీ చేసినట్లు తెలిపింది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని హెచ్చరించింది. సెబీ లేఖపై స్పందించిన ఓలా.. హెచ్చరికల కారణంగా ఆర్థికపరమైన చిక్కులేమీ ఉండవని తెలిపింది. ఈ వివరణతో షేర్లు కోలుకున్నాయని చెప్పవచ్చు.

**ఓలా షేరు ధర..**

మధ్యాహ్నం 2 గంటల సమయంలో 1.34 శాతం నష్టంతో రూ.78.10 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఒక దశలో ఇంట్రాడే కనిష్ఠ స్థాయి రూ. 75.16 స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత ఓలా ప్రకటనతో కాస్త కోలుకుంది. ఓలా ఆల్ టైమ్ హై స్థాయి రూ. 157 వద్ద ఉండగా.. ఆల్ టైం కనిష్ఠ స్థాయి రూ. 66.66 వద్ద ఉంది.

# రత్నాభరణాలపై జీఎస్టీ తగ్గింపు..?

పన్నుల హేతుబద్ధీకరణ సహా వ్యాపారానికి సహకారం అందించేందుకు రుణ లభ్యత పెంచాలని అడిగినట్లు అఖిల భారత రత్నాభరణాల మండలి ఛైర్మన్ రాజేశ్ రోక్డే తెలిపారు. ఈ మేరకు మంగళవారం రోజు ఒక ప్రకటన విడుదల చేశారు. గోల్డ్ రేట్లు ప్రస్తుతం భారీగా పెరుగుతున్నందున.. ప్రస్తుత జీఎస్టీ రేట్లతో పరిశ్రమ, వినియోగదారులపై అధిక భారం పడుతోందని రాజేశ్ అభిప్రాయపడ్డారు. అందుకే రాబోయే బడ్జెట్‌లో ఈ రంగంపై జీఎస్టీని ప్రస్తుతం ఉన్న 3 శాతం నుంచి 1 శాతానికి తగ్గించాలని తాము ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఇంకా నిబంధనల పాటింపును ప్రోత్సహించేందుకు కూడా ఇది ఉపకరిస్తుందని చెప్పారు. మరోవైపు జీఎస్టీ పన్ను రేట్ల తగ్గింపు వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అధికారిక కొనుగోళ్లు ఇంకా పెరుగుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు రోక్డే. ప్రయోగ శాలల్లో అభివృద్ధి చేసిన వజ్రాల పై జీఎస్టీ రేట్లను తగ్గించాలని జీజేసీ కోరింది. ప్రస్తుతం సహజసిద్ధంగా లభించే వజ్రాలకు, ల్యాబ్స్‌లో అభివృద్ధి చేసిన వజ్రాలకు ఒకటే జీఎస్టీ రేటు వర్తిస్తోంది. జువెల్ల రీ రంగంకోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేటాయించా లని..రాష్ట్రాల వారీగా నోడల్ అధికారుల్ని నియమించా లని కోరింది. ఆభరణాల కొను గోలుకు కూడా ఈఎంఐ అంశాన్ని పరిశీలించాలని కూడా తాము ప్రభుత్వాన్ని కోరినట్లు జీజేసీ వైస్ ఛైర్మన్ అవినాశ్ గుప్తా తెలిపారు.

# కొత్త పన్ను శ్లాబులతో ఇదే బెనిఫిట్..

2024 బడ్జెట్ సమయంలో కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక మార్పులు చేసిన సంగతి తెలిసిందే. పాత పన్ను విధానంలో మాత్రం ఎలాంటి మార్పులు చేయకుండా.. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్ పెంచడంతో పాటు టాక్స్ శ్లాబుల్ని కూడా సవరించింది. దీంతో మధ్యతరగతికి కాస్త ఉపశమనం కలిగింది. ఇప్పుడు గరిష్టంగా రూ. 7.75 లక్షల వరకు అస్సలు టాక్స్ ఉండదు. పూర్తి వివరాల్ని చూద్దాం.

2025: భారత్‌లో నిర్దిష్ట ఆదాయం దాటితే పన్ను చెల్లించాలన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం దేశంలో పాత పన్ను విధానం, కొత్త పన్ను విధానం ఉన్నాయి. ఇక కొంత కాలంగా పాత పన్ను విధానంలో అసలు ఎలాంటి మార్పులు చేయట్లేదు కేంద్ర ప్రభుత్వం. త్వరలోనే దీనిని రద్దు చేస్తుందన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో మాత్రం వరుసగా ప్రతి బడ్జెట్‌లోనూ మార్పులు చేస్తూనే ఉంది. 2024 బడ్జెట్ సమయంలో ఇదే విధంగా కొత్త పన్ను విధానం కింద స్టాండర్డ్ డిడక్షన్ పెంచింది. అంతకుముందు రూ. 50 వేలుగా మాత్రమే ఉండగా.. దీనిని రూ. 75 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. పాత పన్ను విధానంలో మాత్రం ఇది రూ. 50 వేలుగానే ఉంది. దీంట్లో మార్పులు చేయలేదు.

కొత్త పన్ను విధానంలో ఇదొక్కటే కాకుండా ఇంకా పన్ను శ్లాబుల్ని కూడా సవరించింది. వేతన జీవులకు, మధ్య తరగతి వారికి ఊరట కలిగించేలా మరింత సరళీకృతం చేసింది. ముఖ్యంగా రూ. 6నుంచి 7 లక్షలు, రూ. 9 నుంచి 10 లక్షల వరకు ఆదాయ బ్రాకెట్లలో ఉండే వారికి ప్రయోజనం చేకూర్చనుంది. ఇందులో కీలక మార్పులు చేసింది.

కనీస పన్ను మినహాయింపు పరిమితి కొత్త పన్ను విధానంలో రూ. 3 లక్షలుగా ఉంది. అంటే రూ. 3 లక్షల వరకు పన్ను చెల్లించాల్సిన పనిలేదు. ఇక గతంలో రూ. 3-6 లక్షల మధ్య పన్ను 5 శాతంగా ఉండగా.. ఇప్పుడు దీనిని రూ. 3-7 లక్షలకు చేర్చారు. ఇంకా రూ. 6 లక్షలపైన ఆదాయం ఉంటే అది 10 శాతం పన్ను పరిధిలోకి వచ్చేది. 2024 బడ్జెట్‌లో మార్పుల నేపథ్యంలో ఇప్పుడు రూ. 7 లక్షల వరకు కూడా 5 శాతం పరిధిలోకే వస్తుంది. ఇంకా రూ. 7-10 లక్షల ఆదాయంపై ఇప్పుడు 10 శాతం పన్ను రేటు ఉంది. గతంలో రూ. 9-12 లక్షలపై 15 శాతం టాక్స్ ఉండేది. ఇప్పుడు 15 శాతం టాక్స్ రూ. 10-12 లక్షలపై వర్తిస్తుంది. ఇక రూ. 12-15 లక్షల ఆదాయంపై 20 శాతం టాక్స్, రూ. 15 లక్షలపై అయితే 30 శాతం పన్ను పడుతుంది.

ఇక కొత్త పన్ను విధానంలో ఇప్పుడు గరిష్టంగా రూ. 7.75 లక్షల వరకు టాక్స్ చెల్లించనక్కర్లేదు. స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75 వేలు తీసేస్తే రూ. 7 లక్షలపై టాక్స్ రేట్లు ఎలా ఉంటాయో చూద్దాం. కొత్త పన్ను విధానం కింద రూ. 7 లక్షల వరకు సెక్షన్ 87కింద పన్ను మినహాయింపు ఉన్న సంగతి తెలిసిందే. ఆలోపు ఆదాయం వారు టాక్స్ చెల్లించనక్కర్లేదు. కొత్త పన్ను విధానంలో టాక్స్ రీబేట్ రూ. 25 వేలుగా ఉండగా.. పాత పన్ను విధానంలో రూ. 12,500 గా ఉంది. రూ. 3 లక్షలు ఆదాయం దాటిన వారు టాక్స్ రీబేట్ పొందాలంటే ఐటీఆర్ ఫైల్ చేయాలి.



ఇక్కడ పన్ను లెక్కలు ఎలా ఉంటాయంటే.. ఉదాహరణకు రూ. 7 లక్షల ఆదాయంపై మొదట 0-3 లక్షల వరకు నో టాక్స్ కాబట్టి.. రూ. 3 లక్షలు తీసేయాలి. అప్పుడు ఇంకా రూ. 4 లక్షలు ఉంటుంది. ఇది రూ. 3-7 లక్షల ఆదాయ బ్రాకెట్లోకి వస్తుంది కాబట్టి ఇక్కడ ప్రస్తుతం 5 శాతం పన్ను ఉంది. రూ. 4 లక్షలపై 5 శాతం టాక్స్ అంటే రూ. 20 వేలుగా ఉంటుంది. వాస్తవానికి రూ. 7 లక్షల ఆదాయం ఉంటే ఇంత పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కానీ టాక్స్ రిబేట్ రూ. 25 వేలుగా ఉంది కాబట్టి ఇక్కడ పన్ను చెల్లించాల్సిన పని లేదు. త్వరలో బడ్జెట్- 2025లో మరి ఎలాంటి మార్పులు తీసుకుంటారో చూడాలి.




# రూ.25 వేలు పొందే ఛాన్స్!

ఆదాయపు పన్ను శాఖ కీలక ప్రకటన చేసింది. సెక్షన్ 87ఏ ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఐటీఆర్ ఫామ్స్ అప్డేట్ చేసినట్లు తెలిపింది. దీని ద్వారా రూ.25 వేల వరకు ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునే అవకాశం లభించినట్లయింది.

ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ పొందేందుకు అర్హత ఉన్న ట్యాక్స్ పేయర్లకు శుభవార్త అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం. ఎవరైతే జులై 5, 2024 తర్వాత ట్యాక్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కోల్పోయారో వారికి మరో అవకాశం లభించింది. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు సీబీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకు అవకాశం ఇచ్చింది.

ఇప్పుడు ఐటీఆర్ ఫామ్స్ 2, 3లో అప్డేట్ చేసిన ఎక్సెల్ యుటిలిటీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఆర్థిక సంవత్సరం 2023-24కు సంబంధించిన సెక్షన్ 87ఏ రిబేట్ కోసం క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే యుటిలిటీలు సైతం త్వరలోనే అందుబాటులోకి వస్తాయని తెలిపింది. ఈ మేరకు సోమవారమే ఓ ప్రకటన జారీ చేసింది. కొత్త సదుపాయం ప్రకారం ఐటీఆర్ ఎక్సెస్ యుటిలిటీలో మాన్యువల్‌గా ట్యాక్స్ రిబేట్ కాలమ్ ఎడిట్ చేసుకోవచ్చు. ఆ తర్వాత ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసినట్లు వాలిడేట్ చేయాల్సి ఉంటుంది. అర్హత కలిగిన ట్యాక్స్ పేయర్లందరూ సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకోవచ్చు. వారు బిలెటెడ్ ఐటీఆర్ లేదా రివైజ్డ్ ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ఇ-ఫైలింగ్ ఐటీఆర్ పోర్టల్ ద్వారా ఫైల్ చేసిన ఐటీఆర్‌ని ప్రాసెస్ చేసేందుకు %ఎుమీ% ఆధారిత యుటిలిటీ అనేది బ్యాకెండ్‌లో సాయం చేస్తుందని పన్ను నిపుణులు చెబుతున్నారు. స్వల్ప కాలిక మూలధన లాభాలు వంటి ప్రత్యేక ఆదాయం ఉన్నట్లయితే సెక్షన్ 87ఏ పన్ను రాయితీని క్లెయిమ్ చేసేందుకు ఎక్సెస్ ఐటీఆర్ యుటిలిటీలో రిబేట్ కాలమ్‌ను మాన్యువల్‌గా సవరించడం మాత్రమే పరిష్కారంగా సూచిస్తున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం జనవరి 7వ తేదీన ఐటీఆర్ ఫామ్స్ ఐటీఆర్-2, ఐటీఆర్- 3 అప్డేట్ చేసినట్లు తెలిపింది. అయితే హెచ్‌టీఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి రాకపోవడంతో సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు ఇంకా అనుమతించడం లేదని పలువురు ట్యాక్స్ పేయర్లు ఫిర్యాదులు చేస్తున్నారు. ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకే అవకాశం ఉంది. ఇప్పటికే వారం గడిచి పోయిన క్రమంలో మళ్లీ ఆందోళన నెలకొంది.



# కొమ్మినేనిపై చంద్రబాబు కక్ష ఇప్పటిది కాదు..

ఏపీ: సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్‌పై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. కొమ్మినేని అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించిన వైఎస్ జగన్.. ఏపీలో అరాచకం రాజ్యమేలుతోందని ఆరోపించారు. ప్రజల తరుపున ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని ప్రయత్నిస్తున్నారని.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు ఎల్లప్పుడూ అధికారంలో ఉండరన్న వైఎస్ జగన్.. మరో నాలుగేళ్ల తర్వాత చేసిన ప్రతి పనికి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సూచించారు.

సీనియర్ జర్నలిస్ట్ కొమ్మనేని శ్రీనివాసరావు అరెస్ట్‌పై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. కొమ్మినేని అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించిన వైఎస్ జగన్.. ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందంటూ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అవుతున్నాయని.. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఏడాది కాలంగా చంద్రబాబు చేస్తున్న అరాచక, అన్యాయ పాలనపై ప్రజల తరఫున ఎవరూ గొంతెత్తకుండా అణిచివేసేందుకు ప్రయత్నిస్తున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. తన దుర్మార్గపు పాలన, మోసాలు, అవినీతి, వైఫల్యాలపై స్వరం వినిపించకుండా తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని జగన్ విమర్శించారు.

70 ఏళ్ల వృద్ధుడైన సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును తాను చేయని వ్యాఖ్యలకు అరెస్టు చేసి కక్షసాధింపులకు పాల్పడుతున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. డిబేట్ జరిగే సమయంలో వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం ఉంటుందని వైఎస్ జగన్ ప్రశ్నించారు. సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, మరికొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతారని జగన్ గుర్తు చేశారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్ట్‌లు మాట్లాడిన సందర్భాలు గతంలో జరగలేదా.. ఇప్పటికీ కొనసాగడం లేదా అంటూ వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని పథకం ప్రకారం.. ఇలా లేని వాటిని ఆపాదిస్తూ, విషయాలను పక్కదోవ పట్టిస్తూ వక్రీకరిస్తున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. కొమ్మినేనిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారి కాదన్న వైఎస్ జగన్.. గతంలోనూ ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టారని ఆరోపించారు. ఇప్పుడు కూడా తనకు మద్దతుగా లేవనే కారణంతో కక్షసాధిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబుకు ప్రజలు అధికారం ఇచ్చింది ఐదేళ్లేనని.. అందులో ఏడాది ఇప్పటికే పూర్తైందని జగన్ గుర్తు చేశారు.

మరో నాలుగేళ్ల తర్వాత చంద్రబాబు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందనే విషయాన్ని చంద్రబాబు గుర్తుపెట్టుకోవాలని వైఎస్ జగన్ సూచించారు. ఇవాళ ఏది విత్తుతారో, రేపు అదే పండుతుందని. అది రెండింతలవుతుందని మర్చిపోకండంటూ వైఎస్ జగన్ హెచ్చరించారు.

# తిరుమలలో మద్యం సేవించిన వ్యక్తి వీడియో..

తిరుమల: తిరుమలలో మద్యం సేవించిన వ్యక్తి అంటూ జరుగుతున్న ప్రచారం అబద్ధమని తెలిపింది టీటీడీ. రెండు రోజులుగా సోషల్ మీడియా వేదికలలో ప్రచారం అవుతున్న ఒక వీడియోలో మద్యం సేవిస్తున్న వ్యక్తి దృశ్యాలను తిరుమలలో జరిగినదిగా చెబుతూ ప్రచారం చేస్తున్నట్లుగా టీటీడీ దృష్టికి వచ్చింది అన్నారు. ఈ ప్రచారాన్ని టీటీడీ పూర్తిగా ఖండిస్తోందని.. సంబంధిత ఘటన అలిపిరి ప్రారంభంలో అంటే తనిఖీ కేంద్రానికి వచ్చే ముందు ప్రాంతంలో జరిగిందన్నారు. ఆ ప్రాంతం తిరుమల పరిధిలోకి రాదని.. అయినా కొందరు వ్యక్తులు ప్రచార యావతో తిరుమలలో అపచారం జరిగిందంటూ ప్రచారం చేయడం మహాపాపం అన్నారు.

భక్తులు తప్పుడు ప్రచారాలను నమ్మకూడదని విజ్ఞప్తి చేస్తున్నామని.. తిరుమల పవిత్రతను దెబ్బతీసే అసత్యాలను ప్రచారం చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపింది టీటీడీ. తిరుమలలో ఓ వ్యక్తి మద్యం సేవించినట్లు ఓ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఓ మద్యం సేవించి.. ఆ ఖాళీ మందు బాటిళ్లను మెట్లపైకి విసిరేస్తున్నట్లు వీడియోలో ఉంది. ఈ క్రమంలో ఈ వీడియో బాగా వైరల్ కావడంతో టీటీడీ స్పందించింది.. ఈ వీడియోకు తిరుమలకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

మరోవైపు టీటీడీ కీలక ప్రకటన చేసింది. 'తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ సౌజన్యంతో జాతీయ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో జూన్ 11న తిరుపతి, అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 07 గం.ల నుండి రాత్రి 07.00 గం.ల వరకు నిరంతరంగా ఉపనిషత్తుల సందేశంపై వ్యాఖ్యానం జరుగనుంది. ఈ కార్యక్రమానికి పౌరాణిక శిరోమణి మరియు ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీ పొన్నా కృష్ణమూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో తైత్తిరీయోపనిషత్, మాండూక్యో పనిషత్తు, ప్రశ్నోపనిషత్తు, కేనోపనిషత్తు, ఐతరేయోపనిషత్తు, కఠోపనిషత్తు అంశాలపై నిర్విరామంగా వ్యాఖ్యానించనున్నారు' అని తెలిపారు.

# ఇచ్చిన మాట నిలుపుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

**కొణిదెల అభివృద్ధికి 50 లక్షలు తన సొంత ట్రస్ట్ ద్వారా నిధుల విడుదల.**

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు... మాండ్ర ,గిత్త.**

నందికొట్కూర్ ఉత్తేజిత ప్రతినిధి జూన్ 10 -



నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని కొణిదెల గ్రామ అభివృద్ధి కొరకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 50 లక్షల రూపాయల నిధులను తన సొంత ట్రస్టు ద్వారా విడుదల చేస్తానని మంగళవారం తెలిపారని నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ,నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి లు తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు యాడ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త జయ సూర్య మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు అప్పటి జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ గ్రామాన్ని సందర్శించి గ్రామాభివృద్ధికి కావలసిన నిధులను అందజేస్తానని అప్పట్లో ప్రకటించడం జరిగింది. అయితే 2024 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రిగా విధులు నిర్వహిస్తున్న కొణిదెల పవన్ కళ్యాణ్ ఓర్వకల్ మండలంలోని పూడిచెర్ల గ్రామానికి ఫారం పార్ట్స్ ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా కొణిదెల గ్రామాభివృద్ధికి తన సొంత నిధులను అందజేస్తానని ప్రకటించిన విషయాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే జయసూర్య గుర్తు చేయడం జరిగిందన్నారు. ఆ మాట నిలుపుకున్న డిప్యూటీ సీఎం గ్రామ అభివృద్ధికి చేయాల్సిన పనులకు సంబంధించిన ప్రణాళిక సిద్ధం చేయాలని అప్పట్లోనే అధికారులను ఆదేశించారు. మంగళవారం 50 లక్షల నిధులను విడుదల చేస్తున్నట్లుగా తమకు సమాచారం అందించినట్లు నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ఎమ్మెల్యే జయసూర్య లు తెలిపారు. నియోజకవర్గంలోని కొణిదెల గ్రామ అభివృద్ధికి రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు మాండ్రా ,గిత్తలు పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే కొణిదెల గ్రామంలో పవన్ కళ్యాణ్ పర్యటిస్తారని ఎమ్మెల్యే జయ సూర్య తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్ , పగిడాల మండల కన్వీనర్ పలుచా ని మహేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ముర్తుజావలి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల దుష్పరిణామాలపై అవగాహన... బి..మంగవల్లి..!

**- కౌమార సంక్షేమంలో తల్లిదండ్రుల పాత్ర**

**- కిషోరి వికాసం పై అవగాహన సదస్సు**

**- హాజరైన సిడిపిఓ... డీసీపీవో.. కమిషనర్**

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జూన్ 10



– కౌమార వయస్సు పిల్లల ఆరోగ్యం ,ఆత్మ విశ్వాసం మరియు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషిస్తారని నందికొట్కూర్ ఐసిడిఎస్ సిడిపిఓ బి. మంగవల్లి , డీసీపీవో స్వప్నప్రియ , మున్సిపల్ కమిషనర్ శెట్టిపల్లి బేబి పేర్కొన్నారు . మంగళవారం పట్టణంలోని స్థానిక జై కిసాన్ పార్క్ నందు కిషోరి వికాసం వేసవి ప్రత్యేక ప్రచారం సందర్భంగా, చివరి ప్రత్యేక సెషన్ – తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ కుమార్తె ఆశయాల సాధనకు అండగా నిలవాలి అన్నారు. ప్రతి కౌమార బాలికకు ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తును నిర్మించడానికి సహకరించాలన్నారు . విద్యకు మద్దతు బాలికలను పాఠశాలలో ఉంచడం ఉన్నత విద్యను పూర్తి చేయడంలో వారికి మద్దతు ఇవ్వడం మరియు బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు . బాల్య వివాహాలను నివారించడం బాలికల ఆరోగ్యం భవిష్యత్తుపై బాల్య వివాహం దుష్పరిణామాలు తదితర వాటిపై తల్లిదండ్రులకు అవగాహన కలిగిన జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు , ఆశీర్వాదమ్మ వెంకటేశ్వరమ్మ ,అనురాధ, అంగన్వాడీ కార్యకర్తలు , విశ్రాంత ఉపాధ్యాయురాలు శోభారాణి ,హెల్త్ సూపర్ వైజర్ ,ఏఎన్ఎం ఆశా వర్కర్లు , కిషోరి బాలికలు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీలో ఆదాయాన్ని పెంపొందించుకోవాలి... రీజనల్ డైరెక్టర్



**మున్సిపాలిటీ లో ప్రజలపై భారాలు వేయకుండా అభివృద్ధి చేస్తాం.**

**మున్సిపల్ ఆదాయానికి గండి కొడితే చర్యలు తప్పవు**

నందికొట్కూర్ ఉత్తేజిత ప్రతినిధి జూన్ 10 -



పట్టణ మున్సిపాలిటీలో ఆదాయాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ విశ్వనాథం కమిషనర్ బేబీని ఆదేశించారు. మంగళవారం వార్షిక తనిఖీలో భాగంగా నందికొట్కూరు మున్సిపాలిటీ ఆయన సందర్శించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ విశ్వనాథం , కమిషనర్ ఎస్ బేబీ సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు మున్సిపాలిటీలో ప్రజలపై పన్నుల భారం వేయకుండా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు సంపద సృష్టించి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తమ సిబ్బంది ఎల్లవేళలా కృషి చేస్తారన్నారు. రానున్న సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మంచినీటిని అందించే పైపులైన్ల లీకేజీని అరికట్టాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, శుభ్రమైన నీటిని ప్రజలకు అందించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ షాపులను బహిరంగ వేలాలు నిర్వహించకుండా అంతర్గతంగా తీర్మానాలు చేసుకొని షాపులను ఉపయోగించుకుంటున్నారని ఆర్ డి దృష్టికి తీసుకురాగా బహిరంగ వేలాలు నిర్వహించకుండా లోలోపల తీర్మానాలు చేసుకొని ఉంటే అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే అలాంటి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ, డి ఈ నాసిర్ ,ఏ ఈ దినేష్ ,టిపిఓ రంగస్వామి ,మేనేజర్ స్పృహలత ,ఆర్ఐ మన్సూర్ భాష తదితరులు పాల్గొన్నారు.



# బెల్ట్ దుకాణం నిర్వహిస్తే కఠిన చర్యలు ..!


**- 10 లీటర్ల నాటుసారా సీజ్, వ్యక్తి అరెస్ట్..**

**- ఎక్సైజ్ సీఐ ఎస్.రామాంజనేయులు నాయక్**

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జూన్ 10 -

గ్రామీణ ప్రాంతాల్లో బెల్టు దుకాణాలు కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్ .రామాంజనేయులు నాయక్ హెచ్చరించారు. మంగళవారం కర్నూలు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ సూచనల మేరకు నందికొట్కూరు మండల పరిధిలోని కోళ్ల బావాపురం గ్రామం వద్ద ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో వడ్డేమాను గ్రామానికి చెందిన బోయ శివకుమారి(32) అరెస్ట్ చేసి ఆమె వద్ద 10 లీటర్ల నాటుసారా సీజ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ తెలిపారు. ఆమెకు నాటుసారా సరఫరా చేసిన కోళ్ల బావాపురం గ్రామ నివాసి కావేటి రాంబాబు(42) మీద కూడా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ దాడులలో నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ జఫరుల్లా, హెడ్ కానిస్టేబుళ్లు పద్మనాభం, శేఖరయ్య నాయక్, కానిస్టేబుళ్లు శివన్న, మధు ప్రసాద్, శ్వేత రాణి, కోళ్ల బావాపురం గ్రామ రెవెన్యూ అధికారి పవిత్ర తదితరులు పాల్గొన్నారు..

# పగిడ్యాల రాయపు ప్రమీలమ్మ మృతి



**- నివాళులర్పించిన ఎమ్మెల్యే గిత్త**

**- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన.. మాండ్ర.**

**- పలువురు ప్రముఖుల నివాళులు.**

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జూన్ 10

–: మండల కేంద్రమైన పగిడ్యాలకు చెందిన రాయపు ప్రమీలమ్మ (82) మృతికి మంగళవారం పలువురు ప్రముఖులు సంతాపం తెలుపుతూ ఘన నివాళులు అర్పించారు. మండలంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించిన ప్రముఖ న్యాయవాది రాజకీయ నాయకులు దివంగత రాయపు గోపాల్ రెడ్డి సతీమణి అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ప్రమీలమ్మ మృతి వార్త తెలుసుకున్న నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూర్ శాసనసభ్యులు గిత్త జయసూర్య, పగిడ్యాల టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి లు ఆమె స్వగృహానికి చేరుకొని మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రమీలమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం వారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . టిడిపి నాయకులు సత్యం రెడ్డి ,దామోదర్ రెడ్డి, ఒలిగి శీను ,బోయ వెంకటేశ్వర్లు ,పగడం శేఖర్ తదితరులు నివాళులు అర్పించారు.

# విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టులో బిగ్ అప్‌డేట్

విశాఖ: మెట్రో ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. ఈ ఏడాది అక్టోబర్‌లో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే కీలక ముందడుగు పడింది. ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ అధికారులు, మెట్రో రైలు అధికారులు విశాఖలో పర్యటించారు. మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. మూడు కారిడార్లతో 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డీపీఆర్ రూపొందించిన సంగతి తెలిసిందే.

విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం నిర్దేశించిన ప్రాంతాలను ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు, మెట్రో రైల్ అధికారులు సోమవారం పరిశీలించారు. అనంతరం.. ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు గురించి కీలక వివరాలు వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును 46.22 కి.మీ మేరకు నిర్మించనున్నట్లు తెలిపారు. విశాఖ మెట్రోలో మొత్తం 42 స్టేషన్లు ఉంటాయని వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు మొదటి దశ కోసం రూ.11000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నట్లు ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి వెల్లడించారు. కొమ్మాది నుంచి కూర్మన్నపాలెం వరకూ.. మెట్రో స్టేషన్ల కోసం నిర్దేశించిన ప్రాంతాలను పరిశీలించినట్లు వెల్లడించారు.

మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజక్టు నిర్మాణ పనులను అక్టోబర్ నుంచి ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇదే విషయాన్ని ఇటీవల వెల్లడించారు. విశాఖ మెట్రో పనులను అక్టోబరులో ప్రారంభిస్తామని.. డబుల్ డెక్కర్ విధానంలో నిర్మించేలా డీపీఆర్ రూపొందించినట్లు నారాయణ ఇటీవల వివరించారు. మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు కన్సల్టెన్సీ నియామకం కోసం.. అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ ఏప్రిల్ నెలాఖరులో బిడ్లను కూడా ఆహ్వానించింది.

మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును మూడు కారిడార్లలో నిర్మించాలని డీపీఆర్ రూపొందించారు. మొదటి దశలో మూడు కారిడార్లలో ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించారు. మొత్తం 46.22 కి.మీ. మేరకు 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మించాలని ప్రతిపాదించారు. విశాఖ స్టీల్ ప్లాంటు–కొమ్మాది కూడలి వరకు ఒక కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్ 34.40 కి.మీ మేర ఉండనుంది. ఈ కారిడార్‌లో 29 మెట్రోస్టేషన్లు ప్రతిపాదించారు. అలాగే గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసు వరకు రెండో కారిడార్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ కారిడార్‌లో 5.07 కి.మీ.లలో 6 స్టేషన్లు ఉండనున్నాయి. తాటిచెట్లపాలెం - చినవాల్తేరు 6.75 కిలోమీటర్ల మేరకు మూడో కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్‌లో 7 మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి.



అలాగే విశాఖ మెట్రో ప్రాజెక్టులో ఐదు ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు కూడా ఉండనున్నాయి. రెండు, మూడు ప్రాంతాలను కలుపుతూ ఐదు చోట్ల ఈ ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్ఏడీ కూడలి, తాటిచెట్లపాలెం, గురుద్వారా కూడలి, మద్దిలపాలెం, హనుమంతువాక కూడలి వద్ద ఈ సమీకృత మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు.

# పోస్టాఫీస్ పథకాలపై కేంద్రం కీలక ప్రకటన..



చిన్న మొత్తాల పొదుపు పథకాలకు ప్రజల్లో ఫుల్ డిమాండ్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇక్కడ కేంద్ర ప్రభుత్వం మద్దతు ఉండటం సహా చిన్న మొత్తాల్లో డిపాజిట్లు చేయొచ్చు. గ్యారెంటీ రిటర్న్స్ వస్తాయి. రిస్క్ ఉండదు. షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ అనే తేడా లేకుండా ఎన్నో స్కీమ్స్ ఉన్నాయి. ఇటీవల కేంద్రం.. ఈ పథకాల వడ్డీ రేట్లను ప్రకటించింది. దేంట్లో ఇప్పుడు వడ్డీ రేట్ల సంగతేంటి? తెలుసుకుందాం.

ఎలాంటి రిస్క్ లేకుండా పెట్టుబడులపై మంచి రాబడి రావాలంటే.. బెస్ట్ ఆప్షన్ కేంద్ర ప్రభుత్వ పథకాలు అని చెప్పొచ్చు. అవే చిన్న మొత్తాల పొదుపు పథకాలు లేదా పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్స్. దీనికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఉంటుంది. రిస్కే లేకుండా కేంద్రం మద్దతుతో గ్యారెంటీ రిటర్న్స్ వస్తాయి. నిర్దిష్ట వడ్డీ రేట్ల ప్రకారం.. నిర్ణీత కాలానికి.. స్థిరమైన రిటర్న్స్ సొంతం చేసుకోవచ్చు. ఇందులో అతిపెద్ద బెనిఫిట్.. చాలా చిన్న మొత్తాల్లో పెట్టుబడులు పెట్టి కూడా ఈ పథకాల్లో చేరొచ్చు. కొన్ని పథకాల్లో మంచి పన్ను ప్రయోజనాలు ఉంటాయి. ఇక్కడ స్వల్ప కాలం, దీర్ఘకాలం ఇలా వేర్వేరు వ్యవధులకు వేర్వేరు స్కీమ్స్ ఉన్నాయి. సీనియర్ సిటిజెన్ల కోసం, ఉద్యోగుల కోసం, ఆడపిల్లల కోసం, మహిళల కోసం.. ఎవరి కోసం వారికి ప్రత్యేకంగా పథకాలు ఉన్నాయని చెప్పొచ్చు.

ఈ చిన్న మొత్తాల పొదుపు పథకాల వడ్డీ రేట్లను కేంద్రం ప్రతి 3 నెలలకు ఓసారి సవరిస్తుంటుంది. ద్రవ్యోల్బణం ఆధారంగా వడ్డీ రేట్లను పెంచడం లేదా తగ్గించడం లేదా స్థిరంగా ఉంచడం చేస్తుంటుంది. గత కొంత కాలంగా వడ్డీ రేట్లను తగ్గించట్లేదు కానీ అలా అని పెంచట్లేదు కూడా. ఇప్పుడు అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికం ముగిసిన తర్వాత.. జనవరి- మార్చికి సంబంధించి వడ్డీ రేట్లను కేంద్రం ప్రకటించింది. అయితే వడ్డీ రేట్లు పెరుగుతాయనుకుంటే మరోసారి ఇన్వెస్టర్లకు నిరాశే ఎదురైంది. అన్ని పథకాల్లో వడ్డీ రేట్లను యథాతథంగానే ఉంచింది.

స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్‌లో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌కు అత్యంత ఆదరణ ఉంది. అయితే ఇక్కడ గత కొన్నాళ్లుగా వడ్డీ రేట్లు తగ్గుతూ వచ్చాయి. 2000 సంవత్సరంలో 12 శాతం వడ్డీ రేటు ఉండగా.. 2020 నాటికి అది 7.10 శాతానికి పడిపోయింది. అప్పటినుంచి స్థిరంగానే ఉంది. ఈసారైనా పెంచుతారనుకుంటే మరోసారి నిరాశే ఎదురైంది.

సుకన్య సమృద్ధి యోజన పథకం వడ్డీ రేట్లు సరిగ్గా ఏడాది కిందట 8 శాతం నుంచి 8.20 శాతానికి పెరగ్గా అప్పటినుంచి వరుసగా నాలుగోసారీ స్థిరంగానే ఉంది. ఇది కేవలం ఆడపిల్లల కోసమే ప్రత్యేకంగా ఉద్దేశించిన పథకం. పదేళ్ల లోపు వయసున్న బాలికలు ఇందులో చేరొచ్చు. సీనియర్ సిటిజెన్ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ రేట్లు 8.20 శాతంగా ఉన్నాయి. ఇది రిటైర్మెంట్ తర్వాత మంచి బెనిఫిట్ అందిస్తుంది. గరిష్ట పెట్టుబడులతో నెలకు దాదాపు రూ. 20 వేలకుపైగా అందుకోవచ్చు.

ఇతర పథకాల విషయానికి వస్తే.. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌లో వడ్డీ రేటు 7.7 శాతంగా ఉంది. కిసాన్ వికాస్ పత్రలో 7.50 శాతంగానే వడ్డీ రేటు ఉంది. ఇక్కడ 115 నెలల్లో అకౌంట్ మెచ్యూర్ అవుతుంది. పోస్టాఫీస్ ఐదేళ్ల టైమ్ డిపాజిట్‌లో కూడా వడ్డీ రేటు 7.50 శాతంగానే ఉంది. మంత్లీ ఇన్‌కం అకౌంట్ పథకంలో వడ్డీ రేటు 7.40 శాతంగా ఉంది. పీపీఎఫ్ సహా మూడేళ్ల టైమ్ డిపాజిట్ వడ్డీ రేటు 7.10 శాతంగా ఉంది. రెండేళ్ల టైమ్ డిపాజిట్ వడ్డీ రేటు 7 శాతంగా ఉంది. ఏడాది టైమ్ డిపాజిట్‌లో 6.9 శాతం, ఐదేళ్ల రికరింగ్ డిపాజిట్ వడ్డీ రేటు 6.7 శాతంగా ఉండగా.. పోస్టాఫీస్ సేవింగ్స్ డిపాజిట్‌లో మాత్రం వడ్డీ రేటు 4 శాతంగానే ఉంది.

# పర్సనల్ లోన్ కోసం చూస్తున్నారా?

బ్యాంకుల్లో పర్సనల్ లోన్లు తీసుకునే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరిగిందని చెప్పొచ్చు. బ్యాంకులు ఒకప్పటి కంటే ఇటీవల దూకుడు పెంచాయి. సులభంగానే లోన్లు మంజూరు చేస్తున్నాయి. ప్రాసెస్ కూడా ఈజీగానే చేస్తున్నాయి. లోన్ తీసుకోవాలంటే సిబిల్ స్కోరు కీలకంగా ఉంటుంది. మరి తక్కువ వేతనం ఉన్నా లోన్లు పొందొచ్చా.. ఇందుకోసం ఏమేం పరిశీలించాలో తెలుసుకుందాం.




మీరు పర్సనల్ లోన్ తీసుకోవాలని చూస్తున్నారా? అయితే మీకు జీతం తక్కువగా ఉందని ఆలోచిస్తున్నారా. అయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీరు ఇప్పటికీ పర్సనల్ లోన్ కోసం అప్లై చేసుకోవచ్చు. చాలా బ్యాంకులు ఇప్పటికీ తక్కువ జీతం ఉన్నప్పటికీ లోన్లు మంజూరు చేస్తున్నాయి. అయితే ఇక్కడ కొన్ని షరతులు వర్తిస్తాయి. అందుకే.. తక్కువ జీతం ఉన్న వారు బ్యాంకుల్లో పర్సనల్ లోన్ తీసుకోవాలనుకుంటే.. మీరు కొన్ని విషయాలు తెలుసుకోవాల్సి ఉంటుంది. ముందుగా లోన్ ఎందుకోసమో ఆలోచించుకోవాలి. ఏదైనా కార్యక్రమం నిర్వహించేందుకా? ఇంటి పునరుద్ధరణ కోసమా? వెకేషన్ వెళ్లేందుకా? ప్రియమైన వారికి ఏదైనా గిఫ్ట్ కొనుగోలు చేసేందుకా? అని ముందుగా తెలుసుకోవాలి.

ఇంకా లోన్ కోసం అప్లై చేసుకునే ముందు మీ అర్హతల గురించి తెలుసుకోవాలి. కొన్ని బ్యాంకులు కనీస జీతం చూస్తుంటాయి. చాలా సార్లు ఇదే మీరు లోన్ పొందకుండా ఆపే అవకాశాలు ఉంటాయి. అందుకే తక్కువ జీతం ఉండి.. వ్యక్తిగత రుణాల కోసం ప్రయత్నిస్తుంటే.. ఏమేం విషయాల్ని పరిగణనలోకి తీసుకోవాలో చూద్దాం.

లోన్ అమౌంట్- చిన్న మొత్తం లోన్ తీసుకోవడం ద్వారా.. చిన్న మొత్తాల్లో ఇన్‌స్టాల్‌మెంట్ల ద్వారా తిరిగి చెల్లించేందుకు సాధ్యపడుతుంది. మీ జీతం తక్కువగా ఉంటే.. అప్పుడు తక్కువ మొత్తంలో లోన్ పొందేందుకు మీరు అర్హులుగా ఉంటారని చెప్పొచ్చు.

ఒకవేళ లోన్ రీపేమెంట్ కోసం ఎక్కువ కాలవ్యవధి తీసుకున్నట్లయితే అప్పుడు నెలవారీగా ఈఎంఐ నగదును తగ్గించుకోవచ్చు.

కో అప్లికెంట్- మీ జీతం తక్కువ ఉన్న సమయంలో, లోన్ కోసం చూస్తుంటే ఇక్కడ గ్యారెంటర్ లేదా కో- అప్లికెంట్‌ను రికమెండ్ చేయొచ్చు. వీరికి ఇక్కడ మంచి సిబిల్ స్కోరు సహా స్థిరంగా ఎక్కువ ఆదాయం ఉంటే లోన్ పొందే ఛాన్స్‌లు పెరుగుతాయి.

ఎక్కువ సిబిల్ స్కోరు- మీ సిబిల్ స్కోరు 700 కంటే ఎక్కువగా ఉన్నట్లయితే అప్పుడు తక్కువ వడ్డీ రేటుకే లోన్ పొందే ఛాన్స్ ఉంటుంది.

ప్రముఖ కంపెనీ- ఒకవేళ మీరు ప్రముఖ కంపెనీలో పనిచేస్తూ.. తక్కువ జీతం పొందుతున్నా లోన్ పొందేందుకు ఇది పెద్ద అడ్డంకిగా ఉండకపోవచ్చు.

డెట్ టు ఇన్‌కం రేషియో- మీరు ఇప్పటికే వేర్వేరు రుణాలు తీసుకొని ఉంటే అప్పుడు పర్సనల్ లోన్ పొందడం కాస్త కష్టమే. ఇక్కడ డెట్- టు- ఇన్‌కం నిష్పత్తి కీలకంగా ఉంటుంది. అంటే ఉదాహరణకు మీ జీతం రూ. లక్షగా ఉంటే లోన్ ఈఎంఐ రూ. 40 వేల కంటే తక్కువగా ఉండాలి. ఇదే రూ. 40 వేల జీతం ఉన్నట్లయితే.. ఈఎంఐ రూ. 16 వేల కంటే తక్కువ ఉండాలన్నమాట.

## కనీసం రూ. 500 పెట్టుబడి పెడితే చాలు..

మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేస్తే దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ వస్తాయని నిపుణులు చెబుతుంటారు. రిస్క్ ఉన్నప్పటికీ మంచి ఫండ్స్ లాంగ్ రన్‌లో లాభాలు ఇచ్చేవి చాలానే ఉంటాయి. స్టాక్ మార్కెట్లకు ప్రత్యామ్నాయంగా దీనిని చూస్తుంటారు. ఇప్పుడు మార్కెట్లోకి మూడు కొత్త మ్యూచువల్ ఫండ్స్ వచ్చాయి. ఇప్పుడు వీటిని సబ్‌స్క్రైబ్ చేసుకోవచ్చు. మార్కెట్లోకి ఇప్పుడు మరో 3 మ్యూచువల్ ఫండ్స్ వచ్చాయి. వీటిని ఇప్పుడు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులో ఉంచారు. 3 ఫండ్స్ థిమాటిక్ ఫండ్, ఈఎల్ఎస్ఎస్ కేటగిరీ ఫండ్, గిల్ట్ ఫండ్ ఉన్నాయి. ఇందులో బజాజ్ ఫిన్‌సర్వ్ మ్యూచువల్ ఫండ్ నుంచి 2 స్కీమ్స్ ఉన్నాయి. మరొకటి యూటీఐ మ్యూచువల్ ఫండ్. ఇందులో బజాజ్ ఫిన్‌సర్వ్ టాక్స్ సేవర్ ఫండ్ గురించి ప్రధానంగా చెప్పుకోవాలి. ఇది ఈఎల్ఎస్ఎస్ ఫండ్. అంటే దీంట్లో పెట్టుబడులపై భారీగా పన్ను ఆదా చేసుకోవచ్చు. ఆర్థిక సంవత్సరంలో రూ. 1.50 లక్షల వరకు టాక్స్ తగ్గించుకోవచ్చని చెప్పొచ్చు. సబ్‌స్క్రిప్షన్ ఇప్పటికే ప్రారంభం కాగా.. జనవరి 22 లాస్ట్ డేట్. ఇక దీంట్లో కనీసం రూ. 500 తో ఇన్వెస్ట్ చేయొచ్చు. ఒకేసారి లేదా సిప్ రూపంలో ఇన్వెస్ట్ చేయొచ్చు. దేంట్లో అయినా కనీసం రూ. 500 సరిపోతుంది. గరిష్టంగా ఎంతైనా పెట్టొచ్చు. సిప్‌కు అయితే కనీసం 6 ఇన్‌స్టాల్‌మెంట్స్ చెల్లించాలి. బజాజ్ ఫిన్‌సర్వ్ గిల్ట్ ఫండ్ కూడా సబ్‌స్క్రిప్షన్ ప్రారంభించగా.. జనవరి 13 వరకు కొనసాగనుంది. ఇది రుణ తరగతికి చెందిన ఓపెన్ ఎండెడ్ పథకం. దీంట్లో కనీస పెట్టుబడి రూ. 5000 గా ఉంది. ప్రధానంగా ప్రభుత్వ సెక్యూరిటీల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. అందుకే ఇక్కడ పెట్టుబడులపై పెద్దగా రిస్క్ లేదు. దీర్ఘకాలంలో స్థిరమైన ప్రతిఫలం ఆశించే మదుపరులకు ఈ స్కీమ్ అనువుగా ఉంటుంది.

# డిపాజిట్లపై దేంట్లో ఎక్కువ లాభం..




సేవింగ్స్ అకౌంట్ల కంటే బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మంచి రిటర్న్స్ వస్తాయని చెప్పొచ్చు. దీర్ఘకాలంలో కూడా మంచి వడ్డీ రేట్లు ఉంటాయి. అయితే ఇప్పుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పోస్టాఫీస్.. రెండింట్లో వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయి.. దేంట్లో ఎక్కువ ఉన్నాయి. రిస్క్ లేకుండా రిటర్న్స్ సాధించాలంటే బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు బెస్ట్ ఆప్షన్‌గా ఉంటాయి. ఇక్కడ రిస్క్ ఉండదు. నిర్దిష్ట వడ్డీ రేట్ల ప్రకారం.. మెచ్యూరిటీకి చేతికి డబ్బులు అందుతాయి. ఇక్కడ వడ్డీ రేట్లే వేర్వేరుగా ఉంటాయి. బ్యాంకుల్ని బట్టి వడ్డీ రేట్లు మారుతుంటాయి. టెన్యూర్‌ను బట్టి కూడా ఒక్కో బ్యాంకులో వడ్డీ రేట్లు ఒక్కోలా ఉంటాయి. ఇక్కడ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఒకేసారి డబ్బులు డిపాజిట్ చేస్తే.. మెచ్యూరిటీ సమయంలో పెద్ద మొత్తంలో చేతికి రిటర్న్స్ అందుతాయన్న సంగతి తెలిసిందే. బ్యాంకుల్లో పొదుపు ఖాతాల కంటే .. ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనే వడ్డీ రేట్లు ఆకర్షణీయంగా ఉంటాయని చెప్పొచ్చు. అందుకే సంప్రదాయ పెట్టుబడిదారులు ఎక్కువగా వీటిల్లో డిపాజిట్ చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఇప్పుడు మనం ఎస్బీఐ, అదే విధంగా పోస్టాఫీస్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో వడ్డీ రేట్లు దేంట్లో ఎలా ఉన్నాయి.. ఇంకా వడ్డీ రేట్లు దేంట్లో ఎలా.. రిటర్న్స్ ఎంత వస్తాయి వంటి వివరాల్ని తెలుసుకుందాం. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు.. ఎస్బీఐ ఏడాది నుంచి ఐదేళ్ల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కనీసం 6.50 శాతం నుంచి 7 శాతం వరకు వడ్డీ రేట్లు ఉన్నాయి. ఈ బ్యాంకులో ఏడాది టెన్యూర్ డిపాజిట్‌పై వడ్డీ రేట్లు 6.8 శాతంగా ఉండగా.. రెండేళ్ల డిపాజిట్‌పై 7 శాతం, మూడేళ్లు, నాలుగేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.75 శాతం వడ్డీ అందుతోంది. అదే ఐదేళ్లకు అయితే ఇందులో 6.50 శాతంగా వడ్డీ రేట్లు ఉన్నాయి. కాబట్టి ఇక్కడ రూ. 5 లక్షలు డిపాజిట్ చేసిన వారికి ఆయా వడ్డీ రేట్ల ప్రకారం ఎంతొచ్చిందనేది చూద్దాం. ఏడాది డిపాజిట్‌పై 6.8 శాతం చొప్పున చూస్తే .. 5 లక్షలపై వడ్డీ రూ. 34,877 వస్తుంది. రెండేళ్లలో 7 శాతం లెక్కన అయితే రూ. 74,441 వడ్డీ అందుతుంది. 3,4 ఏళ్లలో చూస్తే వరుసగా 6.75 శాతం చొప్పున రూ. 1,11,196, రూ. 1,53,508 వడ్డీ చొప్పున వస్తుంది. ఐదేళ్లలో 6.50 శాతం లెక్కన రూ. 1,90,210 వడ్డీ అందుతుంది. పోస్టాఫీసుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లను టైమ్ డిపాజిట్లుగా పేర్కొంటారు. ఇక్కడ ఏడాది, రెండేళ్లు, మూడేళ్లు, ఐదేళ్ల టెన్యూర్‌తో మాత్రమే ఉంటాయి. వీటిల్లో వడ్డీ రేట్లు వరుసగా 6.9 శాతం, 7 శాతం, 7.10 శాతం, 7.50 శాతంగా ఉన్నాయి. ఇక్కడ 5 లక్షలు జమ చేస్తే.. వరుసగా ఏడాదిలో రూ. 35,403బీ రెండేళ్లలో 74,441బీ మూడేళ్లలో రూ. 1,17,538బీ ఐదేళ్లలో రూ. 2,24,974 వస్తుంది. ఎస్బీఐ, పోస్టాఫీసుల్లో పోల్చి చూస్తే.. కేవలం రెండేళ్ల డిపాజిట్‌పైనే ఒకటే వడ్డీ రేటు ఒకటే రిటర్న్స్ వస్తాయి. మిగతా అన్నింటిలోనూ పోస్టాఫీస్ డిపాజిట్లలోనే వడ్డీ అధికంగా వస్తుందని చెప్పొచ్చు.

# బైడెన్ సర్కార్ నిర్ణయంతో అమెరికన్లు సంతోషంగా లేరు..



ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై.. మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్న డొనాల్డ్ ట్రంప్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జో బైడెన్ సర్కార్ తీసుకున్న నిర్ణయంతో అమెరికన్లు సంతోషంగా లేరని మండిపడ్డారు. మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మృతి సందర్భంగా అమెరికాలో నెల రోజుల పాటు జాతీయ జెండాను అవనతం చేయాలని జో బైడెన్ ఇచ్చిన ఆదేశాలపై ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. తన ప్రమాణ స్వీకారం సమయంలో అమెరికా జెండా అవనతం చేసి ఉండటం ఏంటని ప్రశ్నించారు.

గత నవంబర్‌లో నిర్వహించిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్.. ఈ నెల 20వ తేదీన అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే ఇటీవలె అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మి కార్టర్ మృతి చెందిన విషయం తెలిసిందే. జిమ్మి కార్టర్ మృతికి సంతాపంగా ఇప్పటికే ప్రస్తుతం అధికారంలో ఉన్న జో బైడెన్ నేతృత్వంలోని డెమోక్రాటిక్ ప్రభుత్వం.. 30 రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించింది. ఈ 30 రోజుల పాటు అమెరికా జాతీయ జెండాను అవనతం చేయనున్నారు. అంటే సగం వరకు మాత్రమే జెండాను ఎగురవేస్తారు. అయితే ఈ 30 రోజులలోనే అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తాను బాధ్యతలు తీసుకునే సమయంలో జాతీయ జెండా సగం వరకే ఎగురవేసి ఉండటం అమెరికావాసులకు నచ్చడం లేదని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన ట్రూత్ సోషల్ వేదికగా డొనాల్డ్ ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. తాను అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే సమయంలో జాతీయజెండా అవనతం చేసి ఉండడాన్ని బైడెన్ కార్యవర్గం చాలా గొప్ప విషయంగా భావిస్తున్నారని మండిపడ్డారు. ఎందుకంటే నిజానికి వారికి దేశం అంటే ప్రేమ లేదని పేర్కొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మృతి కారణంగా.. అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం సమయంలో జాతీయ జెండా అవనతమై ఉండటం ఇదే తొలిసారి కావచ్చని తెలిపారు. దీన్ని ఎవరూ ఆమోదించరని.. ఈ నిర్ణయంపై ఏ అమెరికన్ పౌరుడు కూడా సంతోషంగా లేరని ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇక వైట్‌హౌస్ మాత్రం.. జిమ్మీ కార్టర్ మృతి సందర్భంగా ప్రకటించిన సంతాప దినాల నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే ఆలోచన లేదని వైట్‌హౌస్ ప్రతినిధి కరీన్ జిన్ పియర్ స్పష్టం చేశారు. మరోవైపు.. జనవరి 20వ తేదీన అమెరికా 44వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇక ఇటీవల జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు జేమ్స్ ఇ.కార్టర్ 3 వెల్లడించారు. 1977-1981 మధ్య కాలంలో అమెరికాకు 39వ అధ్యక్షుడిగా జిమ్మీ కార్టర్ పని చేశారు.

# లగ్జరీ వాచ్‌లు, హ్యాండ్‌బ్యాగ్‌లు..

థాయిలాండ్ ప్రధాని ఆస్తుల చిట్టా వింటే మతి పోవాల్సిందే. కొన్ని నెలల క్రితం థాయిలాండ్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పెటోంగ్టార్న్ షినవత్ర.. తాజాగా తన ఆస్తులు ప్రకటించారు. తనకు 400 మిలియన్ డాలర్ల ఆస్తులు ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా తన వద్ద లగ్జరీ వస్తువులు ఉన్నాయని పేర్కొన్నారు. 75 లగ్జరీ వాచ్‌లు, 200 డిజైనర్ బ్యాగులు ఉన్నాయని వెల్లడించారు. ఆమె తండ్రి థాయిలాండ్ ప్రధానమంత్రిగా పనిచేయగా.. తాజాగా ఆమె బాధ్యతలు చేపట్టారు. థాయిలాండ్ ప్రధానమంత్రి పెటోంగ్టార్న్ షినవత్ర.. తన ఆస్తుల వివరాలను జాతీయ అవినీతి వ్యతిరేక కమిషన్-ఎన్ఏసీసీకు సమర్పించారు. కొన్ని నెలల క్రితం థాయిలాండ్ పీఎంగా పదవిని చేపట్టిన పెటోంగ్టార్న్ షినవత్రకు 400 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో ఏకంగా రూ.3500 కోట్ల ఆస్తులు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే థాయిలాండ్ మాజీ ప్రధానమంత్రి తక్సిన్ షినవత్ర చిన్న కుమార్తె అయిన ఈ పెటోంగ్టార్న్ షినవత్ర ప్రస్తుతం థాయిలాండ్ ప్రధానిగా కొనసాగుతున్నారు. 38 ఏళ్ల పెటోంగ్టార్న్ షినవత్ర వద్ద లగ్జరీ వస్తువులు ఉన్నట్లు తెలిపారు. తన సంపద అక్షరాల రూ.3,430 కోట్లకు పైమాటేనని



థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్ర వెల్లడించారు. అందులో 75 లగ్జరీ వాచ్‌లు, 200 డిజైనర్ బ్యాగులు కూడా ఉన్నాయని తెలిపారు. 400 మిలియన్ డాలర్ల విలువ థాయ్ కరెన్సీలో 13.8 బిలియన్ల బాత్‌గా ఉన్నట్లు పేర్కొన్నారు. అందులో 5 బిలియన్ బాత్‌ను ఆమె అప్పుల కింద చూపించినట్లు ఎన్ఏసీసీ వెల్లడించింది. డిపాజిట్లు, నగదు రూపంలో ఆమె వద్ద ఒక బిలియన్ బాత్ ఉన్నట్లు తెలిపింది. అలాగే పెటోంగ్టార్న్ షినవత్రకు.. లండన్, జపాన్‌లో ఆస్తులు ఉన్నాయి. మాజీ ప్రధాని తక్సిన్ షినవత్ర మాంచెస్టర్ సిటీ ఫుట్‌బాల్ క్లబ్ ఒకప్పటి ఓనర్ కావడం గమనార్హం. ఇక తక్సిన్ షినవత్ర ఆస్తుల విలువ 2.1 బిలియన్ డాలర్లు అని తెలుస్తోంది. ఆయన థాయ్‌లాండ్‌లోని టాప్-10 మంది ధనవంతుల్లో ఒకరు కావడం గమనార్హం. టెలికమ్యూనికేషన్ సంస్థ షిన్ కార్పొరేషన్ ద్వారా ఆయన భారీ ఆస్తులు కూడబెట్టారు. ఇదిలా ఉంటే థాయ్‌లాండ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రెండో మహిళగా పేటోంగ్టార్న్ షినవత్ర నిలిచారు. ఆమె తండ్రి తక్సిన్ షినవత్ర 2001లో థాయిలాండ్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత 2006లో సైనిక తిరుగుబాటుతో ఆయన పదవి నుంచి దిగిపోయారు. 2011 నుంచి 2014 మధ్యకాలంలో పేటోంగ్టార్న్ షినవత్ర మేనత్త (తక్సిన్ షినవత్ర సోదరి) యింగ్లక్ షినవత్ర థాయిలాండ్ ప్రధానిగా ఉన్నారు.

# హష్ మనీ కేసులో ట్రంప్‌కు శిక్ష విధిస్తా..

హష్ మనీ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న డొనాల్డ్ ట్రంప్‌కు ఈనెల 10వ తేదీన శిక్ష విధించనున్నట్లు న్యూయార్క్ కోర్టు జడ్జి స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు తాను శిక్ష విధిస్తానని.. అయితే దాన్ని అనుభవించాల్సిన అవసరం లేదని.. ఫైన్ కూడా చెల్లించాల్సిన అవసరం లేదని వెల్లడించారు. ఈ హష్ మనీ కేసులో ట్రంప్‌కు అన్‌కండిషనల్ డిశ్చార్జ్‌ను అమలు చేయనున్నట్లు న్యూయార్క్ కోర్టు న్యాయమూర్తి తాజాగా వెల్లడించారు.

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు పోర్న్ స్టార్‌కు చెందిన హష్ మనీ కేసు మాత్రం వీడటం లేదు. ఈ హష్ మనీ కేసులో డొనాల్డ్ ట్రంప్ అభియోగాలు ఎదుర్కొంటుండగా.. ఈ కేసులో వాదనలు ముగించిన కోర్టు.. జనవరి 10వ తేదీన తుది తీర్పును వెలువరించనుంది. తాజాగా ఈ కేసు గురించి సదరు జడ్జి స్పందించారు. హష్ మనీ కేసులో డొనాల్డ్ ట్రంప్‌కు శిక్ష విధిస్తానని తేల్చి చెప్పారు. అయితే ఈ కేసులో ట్రంప్ శిక్ష అనుభవించాల్సిన అవసరం లేదని చెప్పడం గమనార్హం. హష్ మనీ కేసుపై తాజాగా విచారణ జరిగింది. ఈ నేపథ్యంలోనే ఈనెల 10వ తేదీన ఈ కేసులో శిక్ష విధిస్తానని న్యూయార్క్ జస్టిస్ హవాన్ మర్చన్ తాజాగా ఆదేశాలు జరీ చేశారు.

అయితే ఈనెల 20వ తేదీన అమెరికాకు కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే.. ట్రంప్ ఈ కేసులో దోషిగా తేలినా జైలు శిక్ష అనుభవించాల్సిన అవసరం లేదని జస్టిస్ హవాన్ మర్చన్ తేల్చి చెప్పారు. అంతేకాకుండా ఈ కేసులో జరిమానా కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా అన్‌కండిషనల్ డిశ్చార్జ్‌ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇక శిక్ష విధించే జనవరి 10వ తేదీన వ్యక్తిగతంగా లేదా వర్చువల్‌గా డొనాల్డ్ ట్రంప్ కోర్టులో హాజరయ్యేందుకు అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. దీంతో శిక్ష పడిన తర్వాత వైట్‌హౌస్‌లోకి అడుగుపెట్టే తొలి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ నిలవనున్నట్లు స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి.

**ట్రంప్‌కు ఈ హష్ మనీ కేసులో శిక్ష విధించాలని న్యూయార్క్ కోర్టు జడ్జి తీసుకున్న నిర్ణయాన్ని ట్రంప్ ప్రతినిధి స్టీవెన్ చియుంగ్ తీవ్రంగా ఖండించారు. చట్ట విరుద్ధమైన కేసును వెంటనే కొట్టివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే పోర్న్ స్టార్ స్టార్మీ డానియల్స్‌కు సంబంధించి హష్ మనీ కేసులో ఇప్పటికే ట్రంప్ దోషిగా తేలారు. ఈ కేసులో 2024 నవంబరులోనే న్యూయార్క్ కోర్టు శిక్ష విధించాల్సి ఉండగా.. అదే సమయంలో అమెరికా కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. దీంతో ఆయన క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ఆయన న్యూయార్క్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన కోర్టు శిక్షను కొన్ని రోజులు వాయిదా వేసింది. ఆ తర్వాత ఈ కేసులో ట్రంప్‌కు రక్షణ కల్పించే అవకాశాలు లేవని తేల్చి చెప్పింది.**



ఇక డొనాల్డ్ ట్రంప్‌కు ఈ హష్ మనీ కేసులో శిక్ష విధించాలని న్యూయార్క్ కోర్టు జడ్జి తీసుకున్న నిర్ణయాన్ని ట్రంప్ ప్రతినిధి స్టీవెన్ చియుంగ్ తీవ్రంగా ఖండించారు. చట్ట విరుద్ధమైన కేసును వెంటనే కొట్టివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే పోర్న్ స్టార్ స్టార్మీ డానియల్స్‌కు సంబంధించి హష్ మనీ కేసులో ఇప్పటికే ట్రంప్ దోషిగా తేలారు. ఈ కేసులో 2024 నవంబరులోనే న్యూయార్క్ కోర్టు శిక్ష విధించాల్సి ఉండగా.. అదే సమయంలో అమెరికా కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. దీంతో ఆయన క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ఆయన న్యూయార్క్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన కోర్టు శిక్షను కొన్ని రోజులు వాయిదా వేసింది. ఆ తర్వాత ఈ కేసులో ట్రంప్‌కు రక్షణ కల్పించే అవకాశాలు లేవని తేల్చి చెప్పింది.

పోర్న్ స్టార్ స్టార్మీ డానియల్స్‌తో డొనాల్డ్ ట్రంప్ ఏకాంతంగా గడిపారనే ఆరోపణలు ఉన్నాయి. 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ఆమె ఈ విషయాన్ని బయటికి చెప్పకుండా ట్రంప్ తన లాయర్ ద్వారా ఆమెకు 1.30 లక్షల డాలర్ల హష్‌మనీని ఇప్పించారనేది ప్రధాన ఆరోపణ. రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ప్రచార కార్యక్రమాల కోసం వచ్చిన విరాళాల నుంచి ఈ డబ్బును ఖర్చు చేశారని.. అంతేకాకుండా వాటి కోసం రికార్డులను మార్చేశారని ట్రంప్‌పై అభియోగాలు ఉన్నాయి. మొత్తం 34 అంశాల్లో ట్రంప్‌పై నేరారోపణలు నమోదు కాగా.. 6 వారాల విచారణ తర్వాత ట్రంప్‌పై మోపిన అభియోగాలన్నీ నిజమేనని 12 మంది జడ్జిలతో కూడిన ధర్మాసనం ఏకాభిప్రాయంతో సంచలన తీర్పు ఇచ్చింది. ట్రంప్‌తో గడిపింది నిజమేనని స్టార్మీ డానియల్స్ కోర్టుకు వెల్లడించింది. ఆమెతో పాటు మొత్తం 22 మంది సాక్షులను కోర్టు విచారణ జరిపింది.

# పెరగనున్న భూముల ధరలు..

హైదరాబాద్: మెట్రో వాటర్ బోర్డు తన సేవలను ట్రిపుల్ ఆర్ (రీజినల్ రింగ్ రోడ్) పరిధి వరకు విస్తరించనుంది. ముఖ్యమంత్రి ఆదేశాలతో అధికారులు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం రోజుకు 550 ఎంజీడీలు సరఫరా అవుతుండగా, విస్తరణతో 750 ఎంజీడీలు అవసరం. గోదావరి రెండో, మూడో దశ పనులు పూర్తికావడంతో అదనంగా 160 ఎంజీడీలు లభిస్తాయి. ఈ విస్తరణ రియల్ ఎస్టేట్ వృద్ధికి, భూముల విలువలు పెరగడానికి దోహదం చేస్తుంది. ప్రాంతీయ అభివృద్ధికి, ప్రజలకు జల వసతి కల్పించేందుకు ఇది కీలక నిర్ణయం.

హైదరాబాద్ మహానగరం.. దాని పరిసర ప్రాంతాలకు తాగునీటి అవసరాలను తీరుస్తున్న మెట్రో వాటర్ బోర్డు, ఇప్పుడు తన సేవలను గణనీయంగా విస్తరించేందుకు సంసిద్ధమవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు.. వాటర్ బోర్డు తన కార్యకలాపాలను రీజినల్ రింగ్ రోడ్ పరిధి వరకు విస్తరించనుంది. ఈ విస్తరణతో హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిది ద్దే ప్రభుత్వ లక్ష్యానికి కీలక అడుగు పడనుంది. ఈ బృహత్తర ప్రణాళిక కోసం అధికారులు ఇప్పటికే ఒక సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు, ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) లోని కొన్ని గ్రామాలకు రోజుకు 550 ఎంజీడీ (మిలియన్ గ్యాలన్స్ పర్ డే) నీటిని వాటర్ బోర్డు సరఫరా చేస్తోంది. నగర జనాభా పెరుగుదల, వేగవంతమైన పట్టణీకరణ, రియల్ ఎస్టేట్ రంగంలో



వస్తున్న వృద్ధి నేపథ్యంలో తాగునీటి అవసరాలు అనూహ్యంగా పెరిగాయి. ఈ భవిష్యత్ అవస రాలను దృష్టిలో ఉంచుకొని, ట్రిపుల్ ఆర్ వరకు జల సరఫరాను విస్తరించడం అత్యవసరం.

త్వరలో గోదావరి రెండు, మూడో దశ పనులు పూర్తయితే.. రోజుకు అదనంగా 160 ఎంజీడీల నీరు అందుబాటులోకి రానుంది. ఈ అదనపు నీటిని ట్రిపుల్ ఆర్ పరిధిలోని గ్రామాలకు సరఫరా చేసేలా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే ట్రిపుల్ ఆర్ వరకు ఉన్న ప్రాంతాలను ప్రభుత్వం అర్బన్ కోర్ ఏరియాగా అభివృద్ధి చేస్తుండటంతో, ఆయా ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం గణనీయంగా పుంజుకుంటో ంది. భూముల విలువలు కూడా పెరుగుతు న్నాయి. వాటర్ బోర్డు పరిధి పెరగడం వల్ల ఈ ప్రాంతాల్లో కొత్త నిర్మాణాలు చేపట్టేవారికి అవసరమైన జల వసతిని సులభంగా అందించవచ్చు. ఇప్పటికే ఆర్ఆర్ఆర్ పరిధిలో స్థలం ఉన్న వారు కొత్తగా నిర్మాణాలను చేపట్టే అవకాశం ఎక్కువగా ఉంది.

**నూతన డిమాండ్లు...**

ప్రస్తుతం వాటర్ బోర్డు పరిధి 1450 చదరపు కిలోమీటర్లు కాగా, ట్రిపుల్ ఆర్ వరకు విస్తరిస్తే మరో 2500 చదరపు కిలోమీటర్ల వరకు పెరిగే అవకాశం ఉంది. ఈ విస్తరణతో వాటర్ బోర్డుకు రోజుకు సుమారు 750 ఎంజీడీల నీటిని సరఫరా చేయాల్సిన అవసరం ఏర్పడుతు ంది. ఈ విస్తృతమైన డిమాండ్‌ను తీర్చడా నికి అవసరమైన మౌలిక వసతులు, పైప్‌లైన్ల నిర్మాణం, పంపింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి బృహత్తర పనులను చేప ట్టాల్సి ఉంటుంది. ఈ ప్రాజెక్టు కేవలం తాగునీటిని అందించడమే కాకుండా, పారిశ్రామిక, వాణిజ్య అవసరాలను కూడా తీరుస్తుంది, తద్వారా రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది. జల వనరుల పంపిణీలో సమర్థవంత మైన నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ కూడా కీలకమైన అంశాలు. భవిష్యత్తులో నీటి కొరతను నివారించడానికి, వర్షపు నీటిని సేకరించడం, భూగర్భ జలాలను పెంపొందించడం, వ్యర్థ జలాల శుద్ధి వంటి సుస్థిర పద్ధతులపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ట్రిపుల్ ఆర్ వరకు వాటర్ బోర్డు విస్తరణతో హైదరాబాద్ భవిష్యత్ వృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బలమైన పునాదులు పడతాయని అంచనా వేస్తున్నారు. ఈ చర్యలు తెలంగాణ ప్రభుత్వ దూరదృష్టిని, ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధతను స్పష్టం చేస్తాయి.

# కొత్త మంత్రులకు శాఖలు.. పాత మంత్రుల్లో మార్పులు



తెలంగాణ: మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై ఉత్కంఠ నెలకొంది. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, వివేక్‌లకు శాఖలు కేటాయించాల్సి ఉంది. ఈ విషయమై సీఎం రేవంత్‌రెడ్డి మరికాసేపట్లో ఢిల్లీకి వెళ్లి ఏఐసీసీ అధిష్ఠానంతో చర్చించనున్నారు. ఆర్థిక, పౌర సరఫరాల శాఖలతో సహా పాత మంత్రుల శాఖల్లోనూ మార్పులు జరిగే అవకాశం ఉంది.

## , కీలకమైన హెూంశాఖ ఆయనకే..?!

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ పూర్తయింది. మంత్రులుగా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం శాఖల కేటాయింపుపై తీవ్ర చర్చ జరుగుతోంది. కొత్త మంత్రులకు శాఖలు కేటాయించాల్సి ఉంది. ఈ విషయమై ఏఐసీసీ అధిష్ఠానంతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరికాసేపట్లో ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో సమగ్రంగా చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.

సంబంధిత కథనాలు

అయితే పాత మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఆర్థిక శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రుల మార్పుపై సీఎం ఏఐసీసీ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆర్థిక శాఖను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖను ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. భట్టి ఆర్థిక శాఖతో పాటు విద్యుత్, ఉత్తమ్ సివిల్ సప్లయ్ శాఖతో పాటు భారీ నీటి పారుదల శాఖలను పర్యవేక్షిస్తున్నారు. ఈ శాఖల మార్పులతో పాటుగా.. సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉన్నహెూం, మున్సిపల్, విద్యా శాఖ, ఇతర కీలక శాఖల కేటాయింపులపైనా ఢిల్లీలో చర్చించే అవకాశముంది.

పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హెూం శాఖ ఇచ్చే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. అలాగే శ్రీధర్‌బాబుకు ఐటీతో పాటు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఇతర కీలక శాఖలు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో ఐటీ శాఖ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రస్తుతం హెూం, మున్సిపల్ సీఎం వద్దే ఉన్నాయి. కొత్తగా మంత్రివర్గంలోకి వచ్చిన వారికి కూడా ప్రాధాన్యతతో కూడిన శాఖలు దక్కే అవకాశం ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన తర్వాత శాఖల కేటాయింపుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ కేబినెట్ మంత్రుల మార్పులు ప్రభుత్వ పనితీరుపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి మరి.

# ప్రారంభమైన కొత్త రేషన్ కార్డుల పంపిణీ..

మంచిర్యాల: జిల్లాలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ జోరుగా సాగుతోంది. అర్హులైన లబ్ధిదారులకు కార్డులను అందజేస్తున్నారు. గతంలో రేషన్ కార్డులు లేని వారికి ఇప్పుడు ప్రభుత్వం వాటిని అందిస్తోంది. కార్డు ఉన్నవారు జూన్ 30లోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. లేదంటే కార్డు రద్దు అవుతుంది. లబ్ధిదారులు మూడు నెలల రేషన్ ఒకేసారి తీసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ చర్యల ద్వారా పౌర సరఫరాల వ్యవస్థను పటిష్టం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది.

మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఇటీవల కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జోరుగా సాగుతోంది. వేమనపల్లి మండలంలోని నీల్వాయి గ్రామంలో సోమవారం నాడు ఏర్పాటు చేసిన రైతు వేదికలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో తహశీల్దార్ సంధ్యారాణి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఆర్. సంతోష్ కుమార్ పాల్గొని, అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్. సంతోష్ కుమార్.. గత ప్రభుత్వం పదేళ్లపాటు రేషన్ కార్డుల జారీని నిర్లక్ష్యం చేయడంతో.. కొత్తగా వివాహం చేసుకున్న దంపతులు, వారి పిల్లలు వంటి అనేకమంది సంక్షేమ పథకాలకు అర్హులు కాకుండా పోయారని గుర్తు చేశారు. ఈ లోటును పూరిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా చురుకుగా చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటికే వేల సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని అధికారులు పేర్కొన్నారు. వీటిలో ఎక్కువగా కొత్తగా పెళ్లైన వారికే అధికంగా రేషన్ కార్డులు మంజూరయినట్లు తెలిపారు.

అయితే.. కేవలం కొత్త రేషన్ కార్డుల పంపిణీతోనే ఆగకుండా, ఇప్పటికే రేషన్ కార్డులు కలిగిన వారు కూడా ఒక ముఖ్యమైన ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు సూచించారు. ఇప్పటికే రేషన్ కార్డు కలిగినవారు జూన్ 30వ తేదీలోపు తప్పనిసరిగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ గడువులోపు ఈ-కేవైసీ చేయించుకోని పక్షంలో, వారి రేషన్ కార్డులు రద్దు అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ ప్రక్రియ ప్రభుత్వ పారదర్శకతను పెంచడం, అనర్హుల తొలగింపు ద్వారా నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చడం లక్ష్యంగా పెట్టుకుంది.

మరో శుభవార్త ఏమిటంటే.. అధికారులు వెల్లడించిన దాని ప్రకారం.. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్నవారు, కొత్తగా పొందినవారు కూడా మూడు నెలల రేషన్ ఒకేసారి తీసుకోవచ్చు. ఇది లబ్ధిదారులకు ఎంతో సౌలభ్యాన్ని అందిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు, రవాణా ఖర్చులు తగ్గించడంలో



సహాయపడుతుంది.

రాష్ట్రంలో పౌర సరఫరాల వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా ప్రజలకు చేరడానికి ఈ చర్యలు ఎంతగానో దోహదపడతాయి. రైతులు, సామాన్యులు, పేద వర్గాలకు ఆహార భద్రత కల్పించడంలో ఈ రేషన్ కార్డులు ఒక కీలక పాత్ర పోషిస్తాయి. అధికారులు గ్రామ స్థాయిలో, పౌర సరఫరాల కార్యాలయాల వద్ద ఈ-కేవైసీ ప్రక్రియకు సంబంధించిన సహాయాన్ని, అవగాహనను నిరంతరం అందిస్తున్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ రేషన్ కార్డులను సక్రమంగా వినియోగించుకోవాలని, తద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడంలో భాగం కావాలని కోరారు. ఇక కొత్తగా దరఖాస్తు చేసే వారు కూడా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించవచ్చని.. వారికి కూడా త్వరలో రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు అధికారులు.

# చర్లపల్లి చెరువు ఒడ్డున చేపలు దహనం..

హైదరాబాద్: చర్లపల్లి చెరువులో స్థానిక మత్స్యకారులు వేలకొలది 'రాక్షసి' చేపలను కాల్చివేశారు. స్థానిక పర్యావరణ సమతుల్యతను దెబ్బతీయటం, మంచినీటి చేపల్ని వేటాడుతుండటంతో వాటిని పట్టి కాల్చేశారు. ఈ చేపలు ఇతర చేపలను, గుడ్లను తినడమే కాకుండా.. నీటిలోని ఆక్సిజన్‌ను అధికంగా వినియోగించి, మత్స్యకారుల వలలను కూడా పాడు చేస్తున్నాయి. మార్కెట్‌లో వీటికి విలువ లేకపోవడంతో జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులు చేసేదేమీ లేక వాటిని దహనం చేశారు.



చర్లపల్లి చెరువు తీరంలో ఆదివారం ఉదయం కాలి బూడిదైన వేలకొలది చేపల అవశేషాలు కనిపించాయి. సగం కాలిపోయిన కొన్ని చేపలు చెరువు నీటిలోకి తిరిగి వెళ్లేందుకు ప్రయత్నించటం కనిపించింది. ఈ చేపలను స్థానిక మత్స్యకారులే కాల్చివేశారు. దానికి కారణాలు కూడా వెల్లడించారు. దహనం చేసిన చేపలు.. పర్యావరణానికి ముప్పు అయిన డెవిల్ ఫిష్ (రాక్షసి చేపలు) అని చెప్పారు. ఇవి చెరువులో మంచినీటి చేపల్ని తినేస్తుడంటంతో వాటిని పట్టి కాల్చినట్లు తెలిపారు. గత కొన్ని నెలలుగా చర్లపల్లి చెరువులో ఈ రాక్షసి చేపల సంతతి విపరీతంగా పెరిగిందని అన్నారు. అవి మంచినీటి చేపల్ని తినేస్తుండటంతో మరో మార్గం లేక వాటిని పట్టి దహనం చేసినట్లు చెప్పారు.

'కొన్ని నెలల క్రితం ప్రభుత్వ అధికారులు మాకు చేప పిల్లలను ఇచ్చారు. చాలా ఆశతో వాటిని చెరువులో వదిలాం. అయితే రాక్షసి చేపలు లార్వా రూపంలో చెరువులోకి వచ్చాయి. అవి మంచినీటి చేపల్ని పూర్తిగా తినేశాయి. ప్రస్తుతం చెరువులో మంచినీటి చేపలు లేవు. కేవలం వేలకొద్దీ రాక్షసి చేపలు మాత్రమే ఉన్నాయి. అందుకే వీటిని పట్టి తగులబెట్టాల్సి వచ్చింది. ఇది తప్ప మాకు మరో మార్గం కనిపించలేదు.' అని చర్లపల్లి మత్స్యకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, కార్యదర్శి విజయ్ కుమార్ వివరించారు.

అసలేంటి రాక్షసి చేపలు..?

హైదరాబాద్‌లోని లాబొరేటరీ ఆఫ్ కన్జర్వేషన్ ఆఫ్ ఎండేంజర్డ్ స్పీసీస్ ఈ చేప జాతి గురించి వివరించింది. పరిశోధన ప్రకారం. ఈ జాతి చేపల్ని మనదేశంలోకి అలంకరణ కోసం, అక్వేరియంలను శుభ్రం చేసేందుకు తీసుకొచ్చారు. ప్రస్తుతం ఈ జాతి చేపలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా తూర్పు కనుమలలోని 60-65 శాతం జల వనరులకు విస్తరించింది. రాక్షసి చేపలు.. చెరువులు, కుంటల్లోని స్థానిక చేపలను వేటాడటం, కీలకమైన ఆక్సిజన్‌ను ఎక్కువగా వినియోగించటం వల్ల స్థానిక పర్యావరణ వ్యవస్థలను తీవ్రంగా దెబ్బతీస్తోంది.

రాక్షసి చేపలు అత్యంత ఆకలిగొన్న సర్వభక్షకాలు, ఇవి స్థానిక చేప జాతులను, చేప గుడ్లను, చనిపోయిన కళేబరాలను కూడా తింటాయి. ఇది సహజ ఆహారపు గొలుసు పర్యావరణ వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తుంది. స్థానిక చేపల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తుంది. ఇవి నీటిలో కరిగిన ఆక్సిజన్‌ను మొత్తం వినియోగిస్తాయి. తక్కువ ఆక్సిజన్ పరిస్థితులను సృష్టిస్తాయి. ఇది ఇతర జల జీవనానికి హానికరం. రాక్షసి చేపలు వాటి భయంకరమైన పదునైన పళ్లతో, బలమైన కవచ శరీరాలతో ఉంటాయి. ఇవి మత్స్యకారుల వలకు చిక్కుకున్నప్పుడు వలలను కొరికేసి దెబ్బతీస్తాయి. వాటిని మార్కెట్‌లో ఎవరూ కొనరు. వాటి వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు.

## ప్రియురాలి మృతిని తట్టుకోలేక ఆత్మహత్య

మెదక్: జిల్లా హవేళిఘనపూర్ మండలంలో ఓ వ్యక్తి వివాహితతో అక్రమ సంబంధం కొనసాగించగా.. విషయం బయటకు తెలియటంతో ముందు సదరు వివాహిత ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆమె మృతిని తట్టుకోలేక ప్రియుడు కూడా సూసైడ్ చేసుకున్నాడు. దీంతో రెండు కుటుంబాల్లోనూ తీవ్ర విషాదం అలుముకుంది. కుంటుబాలను బలి తీసుకుంటున్నాయి. క్షణికావేశంలో చేస్తున్న తప్పులకు అభం శుభం తెలియని చిన్నారులను అనాథలను చేస్తున్నాయి. హవేళిఘనపూర్ మండలంలో వివాహేతర సంబంధం రెండు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. పెళ్లై అప్పటికే భర్త, పిల్లలు ఉన్నా.. వివాహేతర సంబంధాన్ని కొనసాగించారు. ఈ విషయం బయటకు తెలియటంతో అవమాన భారంతో మొదట ప్రియురాలు, ఆ తర్వాత ఆమె మృతిని తట్టుకోలేక ప్రియుడు ఇలా ఒకరి తర్వాత ఒకరుగా ప్రాణాలు తీసుకున్నారు. హవేళిఘనపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన నరేష్ (31)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అదే గ్రామానికి చెందిన మరో వివాహితతో నరేష్ కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఆ వివాహితకు కూడా భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరి వ్యవహారం గ్రామస్తులకు తెలియడంతో గతంలో పెద్ద మనుషులు పంచాయితీ పెట్టి మందలించారు. అయినప్పటికీ వారి అక్రమ సంబంధం కొనసాగుతూనే ఉంది. కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతున్న ఆ వివాహిత జూన్ 2న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. మరుసటి రోజు ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ శనివారం రాత్రి ఆమె మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఆమె ప్రియుడు నరేష్ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ప్రియురాలి దహన సంస్కారాలు జరుగుతున్న సమయంలోనే లింగ్సాన్‌పల్లి శివారులోని అటవీ ప్రాంతానికి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఒకరి తర్వాత ఒకరు ఆత్మహత్య చేసుకోవడం గ్రామంలో విషాద ఛాయలు నింపింది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, ఈ ఘటన వివాహేతర సంబంధాల వల్ల కుటుంబాలు ఎలా ఛిద్రమవుతున్నాయో మరోసారి తెలియజేసింది.

## 60 ఏళ్ల వయసులో సైకిల్ యాత్ర!

తెలంగాణ: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అత్త, తన 60వ పుట్టినరోజును పురస్కరించుకుని 60 ఏళ్ల వయసులో ఏకంగా 600 కిలోమీటర్ల దూరాన్ని సైకిల్‌పై చేరుకున్నారు. హైదరాబాద్ నుంచి చెన్నైకి విజయవంతంగా సైక్లింగ్ పూర్తి చేశారు. మోకాలికి ఆపరేషన్ జరిగి, మెడలో ప్లేట్స్ ఉన్నప్పటికీ శోభనా కామినేని ఈ ఛాలెంజ్‌ను స్వీకరించి తన దృఢ సంకల్పాన్ని చాటుకున్నారు. 2020 డిసెంబర్‌లో ఆమె ఈ సాహసయాత్ర పూర్తి చేయగా.. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

అర కిలోమీటరు నడవమంటేనే అపసోపాలు పడతాం. ఆరు కిలోమీటర్లు సైకిల్ తొక్కమంటే అమ్మో అంటాం. అలాంటిది 60 ఏళ్ల వయసులో దాదాపు 600 కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేయడమంటే నిజంగా అది అసలు సిసలు సాహసమే. ఈ ఘనతను సాధించిన వారు మరెవరో కాదు.. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అత్త ( ఉపాసన తల్లి ), అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ శోభనా కామినేని. తన 60వ పుట్టినరోజు సందర్భంగా 2020 డిసెంబర్‌లో హైదరాబాద్ నుంచి చెన్నైకి ఈ సుదీర్ఘ సైకిల్ యాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సాహసయాత్రకు ముందు ఆమె ఎదుర్కొన్న ఆరోగ్య సవాళ్లు మరింత స్ఫూర్తిదాయకం. మోకాలికి శస్త్రచికిత్స జరిగి, మెడలో ప్లేట్స్ ఉన్నప్పటికీ శోభనా కామినేని ఈ ఛాలెంజింగ్ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఇది ఆమె మానసిక స్థైర్యాన్ని, దృఢ సంకల్పాన్ని చాటిచెబుతోంది. శోభనా కామినేని ప్రయాణం ఆరోగ్యం పట్ల అవగాహనను పెంచడానికి, వయస్సుతో సంబంధం లేకుండా ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించడానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది. ఆమె ధైర్యం, నిబద్ధత చాలా మందికి స్ఫూర్తినిస్తాయి.



# భారీగా పెరిగిన ధరలు..!

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో నెలవారీ పాసులతో ప్రయాణాలు సాగించేవారికి ఆర్టీసీ షాకింగ్ న్యూస్ చెప్పింది. బస్ పాస్ ధరలను భారీగా పెంచింది. అన్ని పాసులపై 20 శాతం పెంపును నేటి నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. కాగా, పెరిగిన బస్ పాస్ ధరల పట్ల ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు షాక్ ఇచ్చారు. బస్ పాస్ ధరలను భారీగా పెంచారు. గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్‌పాస్ ధరలను ఏకంగా 20 శాతం పెంచారు. నేటి నుంచి కొత్త బస్ పాస్ ధరలు అమల్లోకి వస్తాయని ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం రూ.1150 ఉన్న ఆర్డీనరీ బస్ పాస్ ధరను రూ.1400కు పెంచారు. ప్రస్తుతం రూ.1300 ఉన్న మెట్రో ఎక్స్‌ప్రెస్ ధరను రూ.1600కు పెంచారు. రూ.1450గా ఉన్న మెట్రో డీలక్స్ బస్ పాస్ ధర రూ.1800కు పెరిగింది.

ఈ ధరల పెరుగుదలపై సామాన్యులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చిన్న ఉద్యోగులు, దినసరి కూలీలు, తక్కువ ఆదాయ వర్గాల ప్రజలు రోజువారీ ప్రయాణానికి ఈ బస్ పాసులను ఉపయోగిస్తారు. పెంచిన ధరలు వారి నెలవారీ బడ్జెట్‌పై అదనపు భారం మోపుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పాటు బస్ పాస్ ధరలు తమ జీవితాన్ని మరింత కష్టతరం చేస్తుందని అంటున్నారు.

ఇక ఇటీవల హైదరాబాద్ మెట్రో టికెట్ ధరలను కూడా పెంచారు. ఏడున్నరేళ్ల తర్వాత తొలిసారిగా ధరల పెంపును మెట్రో రైల్ లిమిటెడ్ మే 17 నుంచి అమలులోకి తెచ్చింది. ముందుగా 20 శాతం టికెట్ ధరలను పెంచారు. అయితే ప్రయాణికుల నుంచి వచ్చిన వ్యతిరేకత, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పెరిగిన ధరలపై 10 శాతం రాయితీని మే 24 నుంచి ప్రకటించింది. దీంతో చాలా మంది మెట్రోకు బదులుగా బస్సుల్లో ప్రయాణాలు సాగిస్తున్నారు. ఇలాంటి సమయంలో బస్ పాస్ ఛార్జీలు కూడా పెంచటంతో సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణలో పాఠశాలలు, కళాశాలలు ఈ నెల 12వ తేదీ నుంచి తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్తను అందించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యార్థులకు జూన్ 12వ తేదీ నుంచి కొత్త బస్ పాస్‌ల జారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు అధికారులు అవసరమైన ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. నగర వ్యాప్తంగా ఉన్న 40 ఆర్టీసీ కేంద్రాల్లో విద్యార్థులు ఈ బస్ పాస్‌లను పొందవచ్చని ఆర్టీసీ యాజమాన్యం తెలిపింది. కొత్త బస్ పాస్‌ల కోసం విద్యార్థులు ముందుగా %www.tgsrtc.telangana.gov.in/bus-pass-services% వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, అప్లికేషన్ ఫామ్‌ను ప్రింట్ తీసుకుని, దానికి అవసరమైన ధృవపత్రాలను జతచేసి తమకు దగ్గరలో ఉన్న బస్ పాస్ కౌంటర్లలో సమర్పించాలి. ఆ తర్వాత వారికి స్టూడెంట్ బస్ పాస్ అందజేస్తారని ఆర్టీసీ అధికారులు వివరించారు.

# మొర పెట్టుకున్నా పట్టించుకోలేదు



తెలంగాణ: మంత్రి పదవులు దక్కని ఎమ్మెల్యేల్లో అసంతృప్తి రాజుకుంది. కాంగ్రెస్ పెద్దలు బుజ్జగింపు చర్యలు చేపట్టినా వారిలో అసం తృప్త జ్వాల చల్లరాటం లేదు. తాజాగా ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కేబినెట్ విస్తరణపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏళ్లుగా పార్టీకి సేవలందిస్తున్న వారికి కాకుం డా.. కొత్తగా చేరిన వారికి పదవులు ఇవ్వడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను మంత్రి పదవి కోరినా పార్టీ హైకమాండ్ పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.

తెలంగాణ మంత్రివర్గంలోకి కొత్తగా ముగ్గురు మంత్రులను తీసుకున్న సంగతి తెలిసిందే. అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వివేక్, వాకిటి శ్రీహరి ఆదివారం మధ్యాహ్నం రాజ్‌భవన్‌లో మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డితో కలిపి మొత్తం మంత్రుల సంఖ్య 15కు చేరింది. కొత్తగా మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి శాఖల కేటాయి ంపు జరగాల్సి ఉంది. ఇక మంత్రి పదవులు ఆశించి పలువురు ఎమ్మెల్యేలు భంగపడ్డారు. ముఖ్యంగా సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, విద్యాసాగర్ రావు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలను బుజ్జిగంచే పనిలో టీపీసీసీ, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ నిమగ్నమయ్యారు. అయినా వారిలో అసంతృప్తి జ్వాల చల్లారటం లేదు.

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కేబినెట్ విస్తరణపై మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇవాళ (సోమవారం) ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏళ్లుగా పార్టీ జెండానే నమ్ముకుని పనిచేస్తున్న వాళ్లకు మంత్రి పదవులు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి పదవులు కట్టబెడితే పార్టీ పట్ల నాయకులు, కార్యకర్తల విశ్వసనీయత దెబ్బతింటుందని, వారు తీవ్ర మానసిక వేదనకు గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. తాను మంత్రివర్గంలో చోటు కల్పించాలని పదేపదే మొరపెట్టుకున్నా.. పార్టీ హైకమాండ్ కనీసం పట్టించుకోకపోవడం తనకు ఎంతో బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ పరిస్థితులు ఇలాగే కొనసాగితే పార్టీ విపత్కర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరిం చారు. కొన్ని జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటో రాష్ట్ర అధినాయకత్వంతో పాటు అధిష్టానానికే తెలియాలని పరోక్షంగా పార్టీని విమర్శించారు. రంగారెడ్డి జిల్లాలను మంత్రివర్గ విస్తరణలో విస్మరించారని మండిపడ్డారు. ఉమ్మడి పది జిల్లాలకు ఒక్కో మంత్రి పదవి ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. తాను ఇప్పటికీ పదవీ త్యాగానికి కట్టుబడి ఉన్నానని.. తన అసంతృప్తి పదవుల కోసమో, వ్యక్తిగత లాభాల కోసమో కాదని, పార్టీ శ్రేయస్సు కోసమేనని స్పష్టం చేశారు.

